# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 03, అక్టోబర్ 2024 | 16 పేజీలు




9వ పేజీలో...

## జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

## ఎనిమిది గిరిజన కుటుంబాల 'కుల బహిష్కరణ'

**సత్తుపల్లి, అక్టోబర్ 02, ప్రభావార్త:**

విద్య, వైద్య, శాస్త్ర రంగాల్లో ఓ వైపు సమాజం ముందుకు దూసుకు వెళ్తుంటే ఇంకా కొందరు పూర్వ ఆచారాలు వారి మూఢత్వాల ప్రకారం మేము చెప్పిందే వేదం .. మేము చెప్పినట్లు వినాల్సిందే మా మాటలు ఖాతరు చేయకుంటే అందుకు జరిమానాలు కట్టాల్సిందేనని ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రారమ సమీప కొమరంభీం కాలనీ గ్రామ పెద్దలు హుకుం జారీ చేసి ఎనిమిది గిరిజన కుటుంబాలను కుల బహిస్కరణ చేసిన సంఘటన వెలుగు చూసింది.

14వ పేజీలో...



గ్రామంలో ఎవరితో మాట్లాడినా .... నీళ్లు తాగినా రూ. 10 వేలు జరిమానా ....!

కొమరం భీం కాలనీ పెద్దలు తీర్పు

భయం గుప్పెట్లో బతుకుతున్న గిరిజన కుటుంబాలు

## ఆనందోత్సవాలతో ఎంగిలిపూల బతుకమ్మ

# ప్రారంభం





### వాడవాడలా మారుమోగిన బతుకమ్మ పాటలు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్2 ప్రభాతవార్త:**

తెలంగాణ పల్లెల్లో ప్రతి ఒక్క ఆడపడుచు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే బతుకమ్మ పండుగ రానే వచ్చింది.యువతులు ముత్తైదువులు ఆడుతూ పాడుతూ చూపరులను అలరించే అరుదైన వేడుక ఈ బతుకమ్మ పండుగ. మహాలయ అమావాస్యతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు వైభవంగా సాగే ఈ పండుగ బుధవారం వాన కారణంగా ఎంగిలి పూల బతుకమ్మ ఆలస్యంగా ప్రారంభమైంది.జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభించారు.భక్తి శ్రద్దలతో కోలాహంగా జరుగుతున్నాయి.తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అందులో పసుపు ముద్ద లేదా గుమ్మడి పూల కీలాగ్రాన్ని గౌరమ్మ ప్రతి రూపంగా ప్రతిష్టించి బతుకమ్మకు ప్రత్యేక పూజలు జరిపి ఆడపడుచులంతా దేవాలయాలు,ప్రత్యేక కూడలిలో ఆటపాటలతో బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.



2వ పేజీలో...



## అశ్వారావుపేటలో పామాయిల్ రిఫైనరీ

# అనివార్యం

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఆయిల్‌పాం హబ్‌గా వర్థిల్లుతున్న అశ్వారావుపేటలో క్రూడ్‌పామాయిల్ రిఫైనరి స్థాపించాలని తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పాం గ్రోయర్స్ సొసైటీ మహా సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆసంఘ అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు మహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్యల సారధ్యంగా బుధవారం స్థానిక గిరిజన్‌భవన్‌లో అంగరంగ వైభవంగా జరిగిన సదసు ్సలో రాష్ట్ర నలుమూలలనుంచీ పెద్దఎత్తున పామాయిల్ రైతులు హాజరయ్యారు.



2వ పేజీలో...

ఈ ప్రాంతంలో పబ్లిక్ సెక్టార్ కింద అశ్వారావుపేట-అప్పారావుపేట ల్లో అధునాతన ప్రాసెసింగ్ యూనిట్లున్నందున, పెద్దఎత్తున క్రూడ్‌పామాయిల్ ఉత్పత్తి నేపథ్యంలో రీఫైనరి స్థాపిస్తే, ఇటు ఫెడరేషన్‌కు అటు వంటనూనెల వినియోగదారులకు కూడా అన్నిరకాలుగా ఉపయుక్తంగా ఉంటుందని ఈ సభలో పాల్గొన్న అనేక రంగాల్లోని ప్రముఖులు

ఎజి కాలేజ్ ప్రాంగణంలో రీసెర్చ్ నెలకొల్పాలి

ఆయిల్‌పాం గ్రోయర్స్ సంఘ మహాసభలో ఏకగ్రీవ తీర్మానం

400 మంది రైతుల సంతకాలతో నివేదిక

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు ప్రణాళిక

# అశ్వారావుపేటలో పామాయిల్ రిఫైనరీ అనివార్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదేసమయంలో స్థానిక నిరుద్యోగులకూ ఉపాధి దక్కుతుందని, ఎవరికో మన సిపిఒ ని విక్రయించి, ఎడిబుల్ ఆయిల్ని బయటినుంచి కొనుక్కుని ప్యాకింగ్ ద్వారా మార్కెటింగ్ చేసుకోవడం వల్లకూడా సమాఖ్య మీద భారం పడుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే సిద్ధిపేటలో ఈ యూనిట్ పురుడుపోసుకుంటున్నప్పటికీ, దాన్ని కొనసాగిస్తూ ఇక్కడకూడా నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పే ప్రతిపాదనలను పరిశీలించాలని సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. అదే సమయంలో పామాయిల్ పరిశోధనా కేంద్రాన్ని కూడా అందుబాటులోకి తేవాలన్నారు. పెద్దఎత్తున ఈ ప్రాంతంలో పామాయిల్ సాగు విస్తరిస్తున్నందున, సగటు రైతుకి ఆసాగులో ఎదురవుతున్న అనేక సాంకేతిక సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపడానికి అందుబాటులో ఒక్క వ్యవస్థా లేని విషయాన్ని సభయావత్తూ ప్రధానంగా ప్రస్తావించింది. స్థానిక వ్యవసాయ కళాశాలలో చాలినంత స్థలమున్నందున రీసెర్చ్ సెంటర్ మంజూరుచేయాలని, అందుకు అవసరమైన ప్రయత్నాలన్నీ శక్తివంచన లేకుండా సాగించాలని ఆహుతులంతా సంయుక్త ప్రతిజ్ఞ చేశారు. రీఫైనరీ-రీసెర్చ్ సెంటర్ ఈ రెండు విషయాల్లో ఒక కార్యచరణ ప్రణాళికని రూపొందించుకుని ఆమేరకు ముందుకు నడవాలని అనుకున్నారు.

**రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు వ్యూహం**

వేలాది ఎకరాల్లో పామాయిల్ అభివృద్ధి చెందుతున్నందున, అదే నిష్పత్తిలో రసాయనిక ఎరువుల వినియోగం కూడా హద్దుమీరుతున్నదని సభ ఆందోళన వ్యక్తం చేసింది. స్థానిక వ్యవసాయ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి ఈ వేదికనుంచి అదే విషయాన్ని నొక్కివక్కాణించడం గమనార్హం. ఈ క్రమంలో క్రమేపీ రైతుల్ని జీవన ఎరువుల వినియోగంవైపు మళ్ళించడానికి విశేష కృషి చేయడం ఇప్పుడు అందరికర్తవ్యమని ఈ సందర్భంగా ఓ విలువైన ప్రతిపాదన వచ్చింది. కల్పివాటెక్ అనే ఓ ప్రఖ్యాత ఫర్టిలైజర్ సంస్థ వారితో అశ్వారావుపేట ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్(ఎఫ్పిఒ) ఒప్పందం చేసుకోవడం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ ప్రక్రియ ద్వారా పామాయిల్ రైతుకవసరమైన సమస్త జీవన-బయోఫర్టిలైజర్స్ ని అవసరం మేరకు సరఫరా చేస్తారు. ఈ బాధ్యతని ఎఫ్పిఒ తీసుకుంటుంది. తునికి లోని కృషి విజ్ఞాన్కేంద్రం వారి సౌజన్యంతో ఈ టైఅప్ జరిగింది. సభా ప్రాంగణంలో వీరు స్టాల్స్ పెట్టి డెమో నిర్వహించారు. ఈజీటూల్స్, జామాయిల్ నర్సరీల కంపెనీలు కూడా ఇందులో పాల్గొన్నాయి. పామాయిల్ ధరలు పెరగడంలో కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ఇందులో ధన్యవాదాలర్పించారు. పాంగురంగాపురం-మహబూబాబాద్ ప్రాంతానుంచి కూడా రైతులు ఉత్సాహంగా ఇందులో పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపారు. ప్రముఖులు అంకత ఉమామహేశ్వరరావు, జూపల్లి రమేష్, గడ్డిపాటి సత్యం, మద్దినేని వెంకట్, దండు రామరాజు, శీమకుర్తి వెంకటేశ్వరరావు, రావు జోగేశ్వరరావు, తుమ్మ రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, చెలికాని సూరిబాబు, దారా తాతారావు, సొసైటీ లీగల్సెల్ అధ్యక్షులు జలసూత్రం శివరాం ప్రసాద్, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రసంగించారు.

# ఆనందోత్సవాలతో ఎంగిలి పూల బతుకమ్మ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం నగరంలో బతుకమ్మ పాటలతో మారుమోగిపోయింది. ఆకర్షణీయమైన బతుకమ్మలు పూలవనాన్ని తలపించాయి. వాడవాడల్లో ఉయ్యాల పాటలు ,కోలాటాలతో ఆడపడుచులు ఆడిపాడారు. గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయం, స్థానిక రిక్కబజార్ సెంటర్,టీఆర్ఎస్ కార్యాలయం ,రోటరీనగర్, ఇందిరానగర్, శ్రీనివాసనగర్, ఖానపురం, బల్లేపల్లి, గట్టయ్య సెంటర్, గాంధీచౌక్, శ్రీవాసవీకన్యకాపరమేశ్వరీ దేవాలయం, గాంధీనగర్, పిఎస్ఆర్ రోడ్, సారధినగర్, మోతీనగర్, రాపర్తి నగర్, మామిళ్ళగూడెం, బూరహన్పురం, జలగంనగర్, నాయుడుపేట ,ఆర్టిసి కాలనీ, టీచర్స్ కాలనీ తదితర వాడల్లో ఎంగిలి పూల బతుకమ్మను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. మెట్టినింటి నుండి పుట్టినింటికి వచ్చిన ఆడపడుచులు ,స్నేహితురాళ్లు,బంధువులు ఒక్కచోట కలుసుకొని పట్టరాని ఆనందంతో ముచ్చటించుకొని బతుకమ్మ ఆటపాటల్లో నిమగ్నమయ్యారు. డప్పు చప్పులు, కోలాటాలు, బతుకమ్మ పాటలకు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ నృత్యం చేయడం అలరించింది. గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయం బతుకమ్మలతో నిండిపోయింది. బతుకమ్మ డిజె పాటలతో ఉర్రూతలూగించారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి ,తాము తెచ్చుకున్న నైవేద్యం నువ్వులు ,బియ్యం పిండి ఫలహారాలను పంచుకుని ఆరగించారు.

# చెరువుల్లో గుర్రపు డెక్క తొలగించండి

**కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**



పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 02, ప్రభాతవార్త

బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు గాను నగరంలోని చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగింపు పనుల్లో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో సంబంధిత వింగ్ అధికారులతో సద్దుల బతుకమ్మ, దసరా ఏర్పాట్ల పురోగతిపై కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16 చెరువుల్లో కొనసాగుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులు అక్టోబర్ 4 తేదీ లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ, పూలను శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్, బ్లీచింగ్, శానిటేషన్ నిర్వహించాలని, సూపర్ వైజర్లు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఈలు మహేందర్, శ్రీనివాస్, ఉప కమిషనర్ రవీందర్, డిఇ రవికిరణ్, ట్యాగేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, శానిటరీ సూపర్ వైజర్లు భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ కరపత్రాల ఆవిష్కరణ



పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త

మలేరియా కార్మికులతో చలో వరంగల్ ఉమ్మడి జిల్లా మున్సిపల్ ఎన్ఎంఆర్ ఔట్సోర్సింగ్ అండ్ కాంట్రాక్టు డైలీవేజ్ కార్మికుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఐఎన్టియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు పుల్ల రమేష్ కోరారు. వరంగల్ నగరంలో ఈ నెల 28న ప్రారంభమయ్యే సదస్సుకు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు పాశం రవి యాదవ్, ఉమ్మడి జిల్లా ఔట్ సోర్సింగ్ అండ్ కాంట్రాక్టు వర్కరునన యూనియన్ అధ్యక్షులు డి.రమేష్, జనరల్ సెక్రటరీ భైరబోయిన గట్టయ్య, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, 452 కార్మిక సంఘం అధ్యక్షులు శనిగరపు లక్ష్మణ్, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు సాంబరి శేఖర్, సెక్యూరిటీ గార్డు అధ్యక్షులు బొచ్చు అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సురేఖపై అనుచిత పోస్టులను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

## కేసిఆర్, కేటిఆర్, హరీష్‌పై మడికొండ స్టేషన్‌లో ఎమ్మెల్యే నాగరాజు జంగా ఫిర్యాదు

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త

గత మూడు రోజులు క్రితం అటవీ పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అక్కకు జరిగిన అవమానం తెలంగాణ మహిళా లోకానికి జరిగిన అవమానంగా భావిస్తూ అసభ్యకరంగా పోస్టు చేసిన వారిపై కేసిఆర్, కేటిఆర్, హరీష్‌రావుల మీద నేడు మడికొండ పోలీస్‌స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసరకు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పిటిషన్ అందజేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత, ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్ ఎమ్మెల్యే మాట్లాడుతూ సోషల్ మీడియాలో అసభ్య పోస్టులను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. జాగ్రత్త అని హెచ్చరించారు. ఒక మహిళా ప్రతినిధి ఇలా ట్రోల్ చేసే వారిని



ప్రోత్సహిస్తున్న బుద్దిలేని దద్దమ్మలు హరీష్‌రావు, కేటీఆర్‌లను వెంటనే కఠినంగా శిక్షించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేసిఆర్ నాగరాజు డిమాండ్ చేశారు. కొండా సురేఖపై ట్రోలింగ్‌పై హరీష్‌రావు ఒక ట్వీట్ పెట్టి వదిలేయడం కాదని, వారే స్వయంగా పోస్ట్ పెట్టిన వారిని తీసుకొని వచ్చి పోలీస్ వారి అప్పచెప్పి క్షమాపణ చెప్పాల్సిందే అన్నారు. ఈ పిటీషన్ అందజేసే కార్యక్రమంలో పూజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుకై పక్కా సమాచారం సేకరించాలి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పక్కా సమాచారం సేకరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజలకు ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డులు అందజేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ నెల 3న నుంచి సర్వే నిర్వహించనున్నారని, ఇందుకోసం బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అధికారులు, సర్వే బృందాలకు ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ హాజరై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్ సర్వే నిర్వహణ తీరును సిబ్బందికి దృశ్యమాధ్యమం ద్వారా వివరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 3 నుంచి 7 వరకు బల్దియా పరిధి హన్మకొండలో 10, 48 డివిజన్లలో వరంగల్‌లో 12, 38 డివిజన్లలో పైలెట్ ప్రతిపాదికన సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసూనత ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు 50 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలకు ఈ డిజిటల్ కార్డుకు ఎలాంటి సంబంధం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అందించే యూనిక్ ఐడి అని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి వచ్చేలా ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబం వివరాలు వాస్తవ సమగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని, గతంలో ఇంటి యాజమాని (పురుషుగు) ప్రామాణికంగా తీసుకుని సర్వేలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళను యాజమానికి తీసుకుని సమాచారం నమోదు చేయాలని కమిషనర్ తెలిపారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ గ్రామాలు

**ఎంపివో చేతన్‌కుమార్ రెడ్డి**

నడికూడ,ప్రభాతవార్త:

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ గ్రామాలు రూపొందుతాయని నడికూడ ఎంపిఒ ప్రత్యేక అధికారి చేతన్ రెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం నడికూడ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సభలో ప్రత్యేక అధికారి చేతన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమంలో ప్రజలు పాల్గొని సహకరించినపుడే గ్రామం స్వచ్ఛ గ్రామంగా తయారవుతుందన్నారు. 2025-26 సంవత్సరానికి ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనులను సూచించాలని కోరారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలపై ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించిన పోటీల విజేతలకు ప్రత్యేక అధికారి గ్రామ పెద్దలు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి యూనిఫామ్స్ ప్రత్యేక అధికారి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్, మాజీ సర్పంచ్ ఊర రవీందర్‌రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మునగాల దళితులకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి...

## చిన్న మునగాల సీపీఎం గ్రామ మహాసభ భూక్యా వీరభద్రం, చెరుకుమలిల్ల కుటుంబరావు డిమాండ్

*కొణిజర్ల, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*
చిన్న మునగాల గ్రామంలోదళితులకు స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం రెవిన్యూ అధికారులు వెంటనే స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, సీపీఎం కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం చిన్నమునగాల గ్రామ మహాసభ ఇల్లందుల వెంకటినగర్‌లో గుడిమలన్ల దానేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.... రైతులు సాగు చేస్తున్న భూములకు రెవిన్యూ పట్టాలు లేక బ్యాంక్ అప్పులు, రైతుబందు లాంటి పథకాలు అందటం లేదని వవెంటనే రెవిన్యూ అధికారులు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులకు స్మశాన వాటిక రైతులకు పట్టాలు ఇవ్వకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు ప్రజలు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం పార్టీ బలపడితేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అనంతరం సీపీఎం నూతన శాఖ కార్యదర్శిగా చింతనిప్పు నర్సింహారావు, సహాయ కార్యదర్శిగా కంపసాటి శివను మహాసభ ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభలో పార్టీ మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు, చెరుకుమల్లి మోహన్‌రావు, కంపసాటి శివ, కంపసాటి కృష్ణ, పాపగంటి అక్కులు, చెరుకుమల్లి పురుషోత్తరావు, కంపసాటి చిన్న శివ, గమ్మిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహబంధమే కొంపముంచింది

- గల్లంతైన వారిలో ఇరువురు లభ్యం
- కానరాని మరోవ్యక్తి ఆచూకీ
- మూడు కుటుంబాల్లో విషాధచాయలు
- తేరుకోని దానవాయిగూడెం కెనాల్ ఘటన





*క్రైం ఖమ్మం అక్టోబర్ 02, ప్రభాతవార్త :*
వారందరూ పుట్టి పెరిగిన నాటినుంచి ఇప్పటి వరకు స్నేహితులుగా కలిసి మెలిసి ఉంటున్న తరుణంలో ఒక్కసారిగా సాగర్ కాల్వలో నీట మునిగి గల్లంతైయ్యారన్న విషాధ ఘటన స్నేహబంధమే కొంపముంచిందని మూడు కుటుంబాల్లో విషాధచాయలు అలుముకున్నాయి. ఖమ్మం నగరంలోని దానవాయి గూడెం సాగర్ కాల్వలో గల్లంతైన ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి మరో వ్యక్తి ఆచూకీ కోసం ఎంత గాలించిన దొరకలేదు బుధవారం ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దానవాయిగూడెం వద్ద చెల్లా రమేష్ అనే వ్యక్తి మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ సహకారంతో గజ ఈతగాళ్లను రంగంలోకి దించి కనుగొన్నారు. మంగళవారం గల్లంతైన వారిలో భరత్ మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకి చెందిన బండారు భరత్‌కుమార్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ తన తోటి స్నేహితులు కట్టా ప్రసాద్, చెల్లా రమేష్ నాలుగవ వ్యక్తి అయిన రెండు వెంకటేశ్వర్లు కలిసి ఖమ్మం జైల్లో ఉన్నటువంటి తన స్నేహితుడిని చూసి వెళ్లటానికి ఆటోలో బయలుదేరి ఖమ్మం చేరుకున్నారు. దానావాయిగూడెం సమీపంలోని రైల్వే బ్రిడ్జి దగ్గర గల సాగర్ కాల్వలో ముగురు వ్యక్తులు పడి గల్లంతయ్యారు. మణుగూరు మండలం శివలింగాపురం ప్రాంతానికి చెందిన వారందరూ తోటి స్నేహితుడిని పరామర్శ నిమిత్తం వచ్చి పరలోకానికి వెళ్లిపోయారు. గత రెండురోజులుగా రాత్రింబగళ్లు అన్నం ఫౌండేషన్ సహకారంతో మృతదేహాల ఆచూకీ కోసం విశ్వ ప్రయత్నాలు చేయడంతో ఇప్పటివరకు ఇద్దరి మృతదేహాలు మాత్రమే కనుగొన్నారు. మూడోవ్యక్తి ప్రసాద్ మృతదేహం కోసం బుధవారం పొద్దుపోయేవరకు గాలించినప్పటికీ ఫలితం దక్కలేదు. కనుగొన్న రెండు మృతదేహాలను పోస్టమార్టమ్ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు బండారు భరత్‌కు భార్య, ఇద్దరు చిన్నపిల్లలు కలరు. ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ విషాధ వార్త తెలిసిన వెంటనే ఆ కుటుంబంలో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు సంఘటనా స్థలంలో పలువురిని కలిచివేసింది. మరో మృతుడు చెల్లా రమేష్ లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు వీరందరూ అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటూ ఎక్కడికి వెళ్లినా భేదాభిప్రాయాలు లేకుండా సొంత రక్తం పంచుకుపుట్టిన అన్నదమ్ములా ఉంటారని వారివారి కుటుంబ సభ్యుల్లోని తల్లిదండ్రుల రోదనలు అంతాఇంతా కాదు. కాల్వలో పడి మృతి చెందిన మృతదేహాల కుటుంబ సభ్యులు లిఖిత పూర్వకంగా ఖానాపురం హవేలీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఖమ్మం జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న తమ స్నేహితుడు రామును చూసేందుకు వారందరూ ఆటోలో బయలుదేరి వెళ్లారని తిరుగు ప్రయాణంలో ఇంటికి చేరుకుంటారనే ఆశతో ఎదురు చూసిన కుటుంబాల్లో పిడుగులాంటి దుర్వార్త వినాల్సి వచ్చింది. ఖమ్మం నగర ఏసీపీ ఎస్వీ.రమణమూర్తి ఆధ్వర్యంలో సీఐ ఆర్.భాను ప్రకాశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*క్రైం ఖమ్మం అక్టోబర్ 02, ప్రభాతవార్త :*



ఖమ్మం నగరంలోని ముస్తాఫానగర్ సెంటర్లో నివాసం ఉంటున్న వల్లెపు వీరభద్రం బుధవారం మృతి చెందాడు. వడ్డెర వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గుంజా శీను, సెక్రటరీ కూరాకుల మల్లికార్జున్ వీరభద్రం మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గురించి మాట్లాడుతూ అతడు వడ్డెర వర్కర్స్ యూనియన్‌కి అనుకూలంగా ఉంటూ వడ్డెర వర్కర్స యూనియన్ అభ్యున్నతికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించేవాడని చెప్పారు. ఈ రోజున ఆయన మన మధ్య లేకపోవడం బాధగా ఉందని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు వడ్డెర వర్కర్స యూనియన్ సంఘం నుండి తక్షణ సహాయంకింద పదివేల రూపాయలు అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అలాగే వారి కుటుంబానికి వడ్డెర వర్కర్స యూనియన్ సంఘం అండగా ఉంటుందని చెప్పారు. ఆయనతోపాటు వడ్డెర వర్కర్స్ యూనియన్ సభ్యులు ఉన్నారు.

## జాస్తిపల్లి గ్రామ సభలో ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపు

*కామేపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపూజి సేవలను కొనియాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోవు పనులను బుధవారం నిర్వహించిన గ్రామ సభలో గుర్తించారు. ఓటరు జాబితాను కూడా ప్రదర్శించారు. ఆ జాబితాను ఓటర్లు పరిశీలించారు. పంచాయితీ పంప్ ఆపరేటర్ సుదర్శన్ విధులు నిర్వహణకు అవసరమైన పంపు శాడిల్ కొరకు గ్రామ పెద్దలు రాయల వీరన్న వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితతీ స్పెషల్ ఆఫీసర్ డి రమేష్, పంచాయితీ కార్యదర్శి జి దేవి, గ్రామ పెద్దలు దేవేండ్ల యాదగిరి, దేవేండ్ల రామకృష్ణ, దేవేండ్ల కొండ, రాము, వెంకన్న, బత్తుల పుల్లయ్య, రాంబాబు, నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,2,ప్రభాతవార్త*
;పేకాట స్థావరంపై దమ్మపేట పోలీసులు బుదవారం దాడులు నిర్వహించారు.దమ్మపేట మండలం నాచారం శివారులో నిర్వహిస్తున్నా పేకాట స్థావరంపై దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.ఈదాడుల్లో 5 గురు వ్యక్తులు,5 సెల్ ఫోన్‌లతో పాటు 33,330 రూపాయల నగదును స్వాదినం చేసుకున్నట్లు తెలిపారు.

## ద్వీచక్ర వహనాన్ని డీకొట్టిన ఆర్టీసీ బస్సు ఇద్దరు యవకుల పరిష్థితి విషమయం

*ఆళ్ళపల్లి అక్టోబర్02 ప్రభాతవార్త:*
ద్వీచక్ర వహనాన్ని ఆర్టీసీ బస్సు డీకొట్టడంతో ఇద్దరు యువకులు పరిష్థితి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళిన సంఘటన బుదవారం మండలకేద్రంలో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన యువకులు ఎట్టి ప్రణయ్‌తేజ్

కుంజ ప్రవీణ్ ద్వీచక్ర వాహనంతో ఏపి29జెడ్2100 అనంతోగు గ్రామం తమ బందువుల ఇంటికి వెళ్ళి తిరిగి వస్తున్న తరుణంలో మర్కోడు నుండి కొత్తగూడెం వెళ్తున్న ఏపి29జెడ్2100 గల ఆర్టీసీ బస్సు అనంతోగు ఆళ్ళపల్లి గ్రామల మద్య మాకాళ్ళ కట్టె వర్రె దగ్గర సమీపంలో ఎదురుగా వస్తున్న ద్వీచక్రవాహం డీకొట్టడంతో ఇద్దరు యవకులలో కుంజ ప్రవీణ్‌కి తీవ్రగాయాలు అయ్యాయి ఎట్టి ప్రణయ్‌తేజ్ బస్సు ముందు టైరు కింద పడటంతో ఆర్టీసీ బస్సు కొంత దూరం లాక్కోని వెళ్ళడంతో అన్ని శరీర అవయవాలు దెబ్బతినడంతో ప్రాణపాయస్థితిలో ఉన్న యువకులను 108 వాహనంలో మైరుగైన వైద్యంకోసం కోత్తగూడెం వైద్యశాలకు తరలించారు.కొత్తగూడెం నుండి మర్కోడు నడిపే ఆర్టీసీ బస్సులు డ్రైవర్లు ఇష్టం వచ్చినట్టు నడుపుతున్నారని ప్రయణించే ప్రజలతోకూడ అసభ్యకరంగా మాట్లాడుతున్నారని గతంలో ఎన్నిపార్లు ఆర్టీసీ మెనేజర్‌కు చెప్పిన కూడ పలితంలేదని తరసూ ఆర్టీసీ బస్సులతో ప్రమాదాలు జరగుతున్నాయని ఇంతకముందు ప్రమాదాలు జరిగినప్పడే ఆర్టీసీ యజమాన్యం జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరిగేవి కావని ఆర్టీసి బస్సు కావాలనే ప్రవేటు వహనాలు దారి ఇవ్వకుండా ఇబ్బంది పెడతున్నారని ఆర్టీసీ బస్సు ఎదురు వస్తేనే ప్రవేటు వాహనాలు దారులు బయపడుతున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇకనైన తరసు ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ యజమాన్యం జాగ్రత్తలు వహించి బస్సులు నడిపేవిదంగా చూడాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎస్ఐ వివరణ కోరగా ఆర్టీసీ బస్సును డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తామని వారు అన్నారు.

## మహనీయుడు జాతిపిత మహాత్మ గాంధీ

*క్రైం ఖమ్మం అక్టోబర్ 02, ప్రభాతవార్త :*



ఖమ్మం నగరంలోని పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పూజ్య బాపూజీ మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పూలమాలలు వేసి నిళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుడు జాతిపిత మహాత్మ గాంధీ అని కొనియాడుతూ శాంతియుత పోరాటాల ద్వారా హక్కుల ను పొందే మార్గాన్ని చూపారని పేర్కొన్నారు. జాతిపిత మహాత్మ గాంధీ కి పోలీస్ కమీషనర్‌తో పాటు, అదనపు కమీషనర్లు నరేష్‌కుమార్, ప్రసాద్‌రావు కూడా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో అక్తరున్నీసాబేగం, ఆర్ఐ కామరాజు, సెక్షన్ సూపరిండెంట్ జానకీరామ్, ఐటికోర్ టీమ్, మినిస్ట్రీల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### విశ్రాంత పోలీస్ అధికారులకు ఉచిత గుండె వైద్య శిబిరం

**క్రైం ఖమ్మం అక్టోబర్ 02, ప్రభాతవార్త :** ఖమ్మం నగరంలోని స్తంభాద్రి ఆసుపత్రిలో బుధవారం విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడో విడత ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్షతేజ్ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ సంయుక్తంగా శిబిరం ఏర్పాటుకు అవసరమగు సహకారాన్ని అందచేశారు.




## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలో బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతిని ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీనగరంలోని భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మాజీ జెడ్పిటీసీ తెల్లం సీతమ్మ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, పలువురు నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అహింస మార్గంలో నడిచి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి గాంధీ చూపిన మార్గం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచాయని నాయకులు కొనియాడారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు, పిలక వెంకట రమణ రెడ్డి, మట్ట శివాజీ, దర్సి సాంబశివరావు, కొమ్ము రంజిత్ కుమార్, కుంజ శ్రీనివాసరావు, అప్పలరెడ్డి, గద్దం బాలాజీ, తెల్ల శేఖర్, శ్రీధర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ చిత్రపటాలకు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**-ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటిన తహసిల్దార్**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లక్ష్మీ నగరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మొక్కలు నాటడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, ప్రతి ఒక్కరూ మొక్కను నాటి సంరక్షించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు గుడ్ల రామోహన్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎండీ.మస్తాన్ వలీ బేగ్, వీరేందర్, చింటూ, సతీష్, మద్ది ఆంజి తదితరులు పాల్గొన్నారు.



## కే.లక్ష్మీపురం గ్రామంలో బతుకమ్మ వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని కే.లక్ష్మీపురం గ్రామంలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్ల పెద్దలతో గౌరమ్మను స్మరిస్తూ ఆటపాటలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు మంది భద్రమ్మ, యాస జయమ్మ, కనుబుద్ది పద్మ, నంది కృష్ణవేణి, విజయ, జిలకర పద్మ, అనంతుల శోభ, గంధసిరి మల్లమ్మ, యశోధ, నీలమ్మ, సౌజన్య, సరిత, శైలజ, చంద్రకళ, కల్పన, స్వరూప, శ్యామల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## చర్లలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

చర్ల ప్రభాతవార్త:



మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కారంపూడి సాల్మన్, మాజీ ఎంపీటీసీ మడకం పద్మజ, కాంగ్రెస్ నాయకులు సుందరి సురేష్, తోటమల్ల వరప్రసాద్, ఇర్ప శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**-పంచాయతీ కార్యాలయంలో**

గాంధీ జయంతి సందర్భంగా గాంధీ బొమ్మ సెంటర్‌లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి బుధవారం పంచాయతీ సెక్రటరీ సురేష్, స్థానిక వ్యాపారులు రేగల్ల వెంకటరమణ, గొలికర్, ప్రేమ్, దొడ్డి రమణరావు, సుధాకర్, వినోద్‌లు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## కార్మికుల చట్టాల రక్షణకు పోరాటాలే మార్గం

**-సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:

కేంద్రంలో మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాస్తుందని, కార్మికుల చట్టాల రక్షణకు సమైక్య పోరాటాలే మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి అన్నారు. బుధవారం జేసీసీ హమాలి సీపీఎం శాఖ ప్రథమ మహాసభ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ పతాకాన్ని ఎంబీ నర్సా రెడ్డి ఆవిష్కరించి, కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలే ఎజెండాగా పట్టణ వ్యాప్తంగా శాఖ మహాసభలు జయప్రదంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్ కుమార్, సభ్యులు ప్రసాద్, రామారావు, శేషు తదితరులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో బతుకమ్మ సంబరాలు

పాలకుర్తి, అక్టోబరు 2 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో వాడవాడన గ్రామాల్లో బతుకమ్మ సంబరాలను రంగురంగుల పూలను శిఖరంగా పేర్చి ఆపైన గౌరమ్మను ఉంచి మహిళలంతా కలిసి ఆనందంగా చేసుకునే పండుగే బతుకమ్మ. మహిళలు రోజుకో విధమైన బతుకమ్మలను పేర్చి చెరువుల్లోనిమజ్జనం చేస్తుంటారు. బుధవారం అమావాస్య కావడంతో ఎంగిలిపూల బతుకమ్మను పేర్చనున్నారు. మరుసటి రోజు నుంచి అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానేబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నెముద్దల బతుకమ్మ, చివరగా సద్దుల బతుకమ్మతో ఆడపడుచులు సంబరాలు చేసుకుంటారు.

## పేదింట విరిసిన విద్యాకుసుమం

తరిగొప్పుల, అక్టోబరు 2 ప్రభాతవార్త :



నిరుపేద కుటుంబంలో పుట్టి చేతిరాతను నమ్ముకుని మండలకేంద్రానికి చెందిన కర్ణకంటి రాజు తనతండ్రి డ్రైవర్ వృత్తి కొనసాగిస్తూ ఎన్నో కష్టాలను అధిగమించి కొడుకును ఉన్నత చదువులు చదివించడంతో ప్రభుత్వ ఉద్యోగంసాధించాడు. కర్ణకంటి లక్ష్మీ భిక్షపతి కుమారుడైన రాజు డీఎస్సీ 2024ఫలితాల్లో ఎస్‌జీటీ విభాగం నుంచి జనగామ జిల్లాస్థాయిలో రెండవ ర్యాంకు సాధించి తన తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టి మరెందరికో ఆదర్శంగా నిలిచారు.

## ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

చిల్పూరు, అక్టోబరు 2 ప్రభాతవార్త :



తీరొక్క పూలతో కొలిచే బంగారు బతుకమ్మ బుధవారం చిల్పూరు మండలంలో ఉన్న గ్రామాలలో అత్యంత వైభవంగా తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగ సాంప్రదాయ పద్ధతిగా ఆడబిడ్డలు అందరూ తీరొక్క పూలతో చీరన్నపూల హరివిల్లుతోచిన్నాపెద్ద తేడా లేకుండా ఆడబిడ్డలందరూ తంగేడు, గునుగు, గుమ్మడి బంతి మొదలైన పూలతో బతుకమ్మను అందంగా తయారుచేసి కొత్తబట్టలు ధరించి ఉయ్యాల పాటలు పాడుతూ బతుకమ్మ ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో చిన్నాపెద్దా తేడా లేకుండా మహిళలు జానపద పాటలతో ఆటలాడుతూ ఆడపడుచులు పండుగను ప్రారంభించారు.

## అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ

పాలకుర్తి, అక్టోబరు 2 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో అమావాస్య సందర్భంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నప్రసాద దాతలు మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరి మధు, రామగిరి నాగరాజుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ అమావాస్య రోజు పాలకుర్తి మండలకేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చదిరాల జగదీష్; పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు బోనగిరి రంగయ్య, దొడ్డ వెంకటేశ్వర్లు, సింగ వెంకట్రాజు పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల నరసింహులు జయంతి వేడుకలు

పాలకుర్తి, అక్టోబరు 2 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో పట్టణ పద్మశాలీ సంఘంఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, పద్మశాలి ముద్దుబిడ్డ నల్ల నరసింహులు జయంతి సందర్భంగా నల్ల నరసింహులు వారసురాలు అరుణక్క ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పద్మశాలిసంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య, పట్టణ అధ్యక్షుడు చిలుకమారి వెంకన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు మేడారపు సుధాకర్, మండల కార్యదర్శి సుదర్శన్, పెనుగొండ వెంకటేశ్వర్లు, చిదురాల మార్కండేయ, కామరపు సునీల్, బైరుబార్గవ్, బీర్రు సోమన్న, పోగు శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-మొదటిరోజు ప్రారంభమైన

ఎంగిలిపూల బతుకమ్మ

మహబూబాబాద్,అక్టోబర్2,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమైన పండుగ బతుకమ్మ పండుగ. ఇది మహిళలకు ప్రత్యేకమైంది. మొదటి రోజు బుధవారం ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహిళలు చిన్నాపెద్ద తేడా లేకుండా తీరొక్క పూలతో



బతుకమ్మను పేర్చి మధ్యలో గౌరమ్మను ఏర్పాటు చేసుకొని తమ సమీపంలోని చెరువుల వద్దకు, ఆలయాల వద్దకు తీసుకెళ్లి అక్కడ బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలు, కోలాటాలు ఆడారు. ఈ బతుకమ్మ పండుగ తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. మహిళలు మెట్టినింటి నుండి పుట్టినింటికి వచ్చి చిన్ననాటి స్నేహితులను కలుసుకొని కష్టసుఖాలు పంచుకొని బతుకమ్మ పాటలు పాడుతారు. బతుకమ్మ వేడుక పూర్తి అయిన తర్వాత వెంట తెచ్చుకున్న ప్రసాదాలను ఒకరికొకరు పంచుకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

## జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు

భూపాలపల్లి, అక్టోబర్02, (ప్రభాతవార్త)

భారత జాతిపిత మహాత్మగాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటి కార్యాలయం ఆవరణలో జయంతి వేడుకలను నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధు, కమీషనర్ టి రాజేశ్వర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర్య ఉద్యమ సమయంలో గాంధీ గారు చేపట్టిన ఉద్యమాలు, కార్యాచరణ విధి విధానాలు తెలియపరుస్తూ స్మరించుకోవటం, పరిసరాలను పరిశుభ్రం చేయటం జరిగిందన్నారు.

## చీకట్లో బతుకమ్మ వేడుకలు

-కనీస ఏర్పాట్లు చేయని అధికారులు

-సిపిఐ నాయకులు చిందిరాల జ్ఞానేశ్వర్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్2,(ప్రభాతవార్త):



జిల్లాకేంద్రంలోని స్థానిక రామాలయంలో బతుకమ్మ పండుగ నిర్వహించుకోవడానికి పెద్ద సంఖ్యలో మహిళలు రాగా వారికి కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయాలేదని సిపిఐ నాయకులు చిందిరాల జ్ఞానేశ్వర్ ఆరోపించారు. అయితే సాయంత్రం 5గంటల సమయంలో విద్యుత్‌కు అంతరాయం కలుగగా వచ్చిన మహిళలు తమ వెంట తెచ్చిన సెల్‌ఫోన్ టార్చ్‌లతో బతుకమ్మ ఆడుకున్నారని ఇలాంటి దుస్థితి రామాలయంలో ఏర్పడిందని కనీసం జనరేటర్ సౌకర్యం కూడా లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గతంలో బతుకమ్మ ఆడి వస్తుంటే మహిళలపై ఉన్న ఆభరణాలు దొంగలించిన సంఘటనలు అనేకం ఉన్నాయని దాన్ని దృష్టిలో పెట్టుకొని కనీస ఏర్పాట్లు కూడా చేయకపోవడం వలన పట్టణ మహిళలు అసహనం వ్యక్తం చేసినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులు రామాలయం చుట్టూప్రక్కల ఎలాంటి శుభ్రత చేయకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ఆలయంలో జనరేటర్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా గాంధీజయంతి వేడుకలు

-నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మురళినాయక్

మహబూబాబాద్,అక్టోబర్2,(ప్రభాతవార్త):



మహాత్మ గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ పార్కులో మహత్ముని విగ్రహానికి ఎమ్మెల్యే మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డిలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఒక్క భారతీయుడు గాంధీజి అడుగుజాడల్లో నడిచి శాంతియుత మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. అహింస, శాంత మార్గాలతోనే దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహనీయుడు గాంధీజి అని కొనియాడారు. తెల్లదొరల పాలన నుండి భారతదేశానికి విముక్తి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై ప్రణాళికలు రూపొందించాలి

కురవి,అక్టోబర్2,(ప్రభాతవార్త):

జాతీయ గ్రామీణ ఉపాధి హామి పనులకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వీరబాబు తెలిపారు. బుధవారం కురవి మేజర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన పనులను పంచాయతీ నిధుల నుండి గుర్తించుటకు అందరి సలహాలు స్వీకరించడం జరిగిందన్నారు. అట్టి పనులను నవంబర్ 30న గ్రామసభ నిర్వహించి ప్రణాళికలను అమోదించి ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందన్నారు.

## శాంతి అహింసా సిద్ధాంతాల మార్గదర్శకులు బాపూజీ

మహబూబాబాద్, అక్టోబర్2 (ప్రభాతవార్త):



అహింసా, శాంతి మార్గాలను రెండు ఆయుధాలుగా దేశప్రజలను ఏకతాటిపై నడిపించి శాంతియుతంగా దేశప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మగాంధి అని టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బాపూజి 155వ జయంతిని పురస్కరించుకొని బుధవారం గాంధిజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం తీసుకరావడంతో బ్రిటిష్‌వారితో పోరాడారన్నారు. ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటు యువత గాంధి సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబ్రహ్మచారి, జిల్లా ట్రెజరర్ మైసూర్ రోహిత్‌కుమార్, వైస్‌ప్రసిడెంట్ సురేష్, తదితరులున్నారు.

## ఉదయ్‌చందర్ అకస్మిక మరణం కాంగ్రెస్‌పార్టికి తీరనిలోటు

మహబూబాబాద్, అక్టోబర్2 (ప్రభాతవార్త):



సీనియర్ అడ్వకేట్, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ గుండె పోటుతో అకస్మిక మరణం మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టికి తీరని లోటని ఏఐసిసి ఆదివాసీ కాంగ్రెస్ వైస్‌చైర్మన్, టిపిసిసి ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్, తెలంగాణ ఎస్టి కార్పోరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. బుధవారం కాంగ్రెస్‌పార్టి నాయకులతో కలిసి ఉదయ్‌చందర్ స్వగృహంలో కుటుంబాన్ని సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఆత్మీయ సోదరులు, సీనియర్ అడ్వకేట్, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. అడ్వకేట్ వృత్తిలో నిరుపేదల పక్షాన వాదనలు వినిపించడమే కాకుండా వారిదారిఖర్చుల కోసం ఆదుకునే మృదుస్వభావి అన్నారు. అన్ని రాజకీయ, సామాజిక, కుల సంఘాలతో మమేకమై బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటు తలలోనాలికగా మెదిలిన గొప్పవాడు మనమధ్యలో లేకపోవడం ఎంతో విచారించదగ్గ విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు, ఆయన వెంట ఉన్నారు.

## గాంధీ జీవితం ఆదర్శనీయం

మరిపెడ,అక్టోబర్2,(ప్రభాతవార్త):

భారత జాతిపిత మహాత్మగాంధీ జీవితం దేశ ప్రజలందరికి ఆదర్శనీయమని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి అన్నారు. గాంధీజయంతిని పురస్కరించుకొని బుధవారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు హాజరై మాట్లాడుతూ బ్రిటిష్ కబంద హస్తాల నుండి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకభూమిక పోషించారన్నారు. అహింసా ఆయుధంతో శాంతిమార్గంలో నిరసనలు తెలియజేస్తూ దేశానికి విముక్తి కల్పించారన్నారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటిలో శ్రమదానం నిర్వహించారు.

## మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

- మూఢనమ్మకాల నిర్మూలన సంఘం

జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరినరేష్

మహబూబాబాద్, అక్టోబర్2 (ప్రభాతవార్త):



మూడనమ్మకాలను నమ్మితే ఆర్థిక మానసిక ఇబ్బందుల భారినపడతారని అందుకు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు గ్రామాలలో ఎక్కువశాతం మూఢనమ్మకాలను నమ్మి మోసపోతారని, ఆర్థికంగా చితికరంతో భూతవైద్యులుగా గ్రామాల్లో చలామని అవుతు ప్రజల వీక్‌నెస్‌ను ఆసరాగా తీసుకొని మోసం చేయడం జరుగుతుందన్నారు. మంత్రాలు, బాణామతి, చేతబడి పేరులతో ప్రజలను నమ్మించి ఆర్థికంగా దోచుకుంటారని, భూతవైద్యులను ఆశ్రయించరాదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ శాఖ గ్రామాల్లో మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలని ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. చిన్నముప్పారం గ్రామంలో మృతిచెందిన మల్లం యాకయ్య కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో గూడూరు మండకేంద్రంలో నడిరోడ్డుపై మంత్రాల నేపంతో జంటహత్యలు జరిగినాయని గుర్తుచేశారు, జిల్లాఎస్పిగా కోటిరెడ్డి ఉన్న హయాంలో వారితో కలిసి అవగాహన ప్రజాచైతన్య కార్యక్రమాలు చేపట్టామన్నారు. కాకతీయ యూనివర్సిటి ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా మొత్తం పర్యటించనున్నట్లు తెలిపారు. మూఢనమ్మకాలను మతాలు, భక్తితో ముడి పెట్టకూడదని, అన్నికులాలు, మతాలు మూడనమ్మకాలను విడిచిపెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకురాలు జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత,, యూత్‌రాష్ట్ర కన్వీనర్ అచ్యుత్‌రాజ్, ఎంఎస్ఎస్ జిల్లా అధ్యక్షులుమేదరి సారయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి అకారపు ఉపేంద్రదేవి, యూత్‌సెక్రటరి మంగళంపల్లి ప్రశాంత్, వరంగల్ నాయకులు చింత ఆనందం, తదితరులున్నారు.

## ఎస్‌బిఐ ఏటిఎం కేసును చేదించిన పోలీసులు

-నిందితున్ని రిమాండ్‌కు తరలింపు

బయ్యారం,అక్టోబర్2,(ప్రభాతవార్త):



మండలకేంద్రంలో 2024ఫిబ్రవరి18న అంతరాష్ట్ర దొంగల ముఠా ఎస్‌బిఐ ఏటిఎంను ధ్వంసం చేసి సినీ ఫక్కిలో రూ.28లక్షలు దొంగతనం చేసి పరారయ్యారు. సదరు నిందితులను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు సిఐ రవికుమార్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రం జోద్‌పూర్ జిల్లా పలోడి ప్రాంతానికి చెందిన అబ్దుల్ గని మరికొంతమందితో కలిసి కారులో వచ్చి గ్యాస్ కట్టర్‌తో గంటా 20నిమిషాల వ్యవదిలో ఎటిఎం దొగతనం చేశారని దొంగతనం ఎలా చేశారో మీడియా ముందు వివరించడం జరిగిందన్నారు. ఇతనిపై రాష్ట్రంలో పలు ఏటిఎంల చోరి కేసులు, చీటింగ్ కేసులు నమోదైయ్యాయని తెలిపారు. ఏ1 నిందితునిగా నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంతరాష్ట్ర దొంగను పట్టుకున్న బయ్యారం ఎస్సై తిరుపతి, ఇతర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, డిఎస్పి తిరుపతిరావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై జీనత్‌కుమార్, పోలీస్ సిబ్బంది అనిల్, రంజిత్, శ్రీను, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అర్ధరాత్రి సమయంలో ఇసుక రవాణా అడ్డుకున్న పీసా కమిటి ఉపాధ్యక్షురాలు

*ములకలపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీలో అర్ధరాత్రి జరుపుతున్న ఇసుక రవాణాను పీసా కమిటి ఉపాధ్యక్షురాలు అడ్డుకోవడం జరిగింది. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో సీతారంపురం శివారు ముర్రేడు వాగు బ్రిడ్జి నందు కొత్తగా ఏర్పాటు చేసిన ర్యాంప్ నందు ఇసుక ట్రాక్టర్‌లను లోడ్ చేసి వస్తుండగా సీతారాంపురం పీసా కమిటి ఉపాధ్యక్షురాలు కోండ్రు పద్మ వాటిని అడ్డుకున్నారు. దీంతో కొందరు వ్యక్తులు ఆమెపై దురుసుగా ప్రవర్తించినట్లు ఆమె పేర్కొన్నారు. పంచాయతీ అభివృద్ధికి అడ్డుపడుతూ వాళ్ళ స్వార్థం గురించి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని ఈ విషయంపై అధికారులు చూసి చూనడట్లు వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు.

## వయో వృద్ధులు చట్టాల పట్ల అవగాహన కల్గి ఉండాలి

## మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి



*మధిర అక్టోబర్,02 ప్రభాతవార్త :*

వయోవృద్దులు వారి సంక్షేమం కోసం చేసిన చట్టాల పట్ల అవగాహన కల్పించుకుని వారి హక్కులను సంరక్షించుకుంటూ సంతోషంగా భావి జీవితాన్ని గడపాలని మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్‌రెడ్డి కోరారు. వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మధిర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధవారం పారుపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసి అవగాహన సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వయోవృద్ధులందరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండి, తమ హక్కులను సంరక్షించుకుంటూ ఆనందంగా జీవించాలని కోరారు. సంఘ సభ్యులు వీరభద్రం, ఇతరులు కొందరు వ్యక్తం చేసిన సమస్యలకు చట్టబద్దమైన పరిష్కారాను సూచించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. గత పది సంవత్సరాలుగా సంఘం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహింపబడుతున్న ఉచిత హోమియో వైద్య శిబిరంను జడ్జి సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాధవరపు నాగేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘ బాధ్యులు హ్యూమన్ రైట్స్ సంఘ బాధ్యులు పేషంట్స్ పాల్గొన్నారు.

# స్వచ్ఛ భూపాలపల్లి కార్యక్రమం చేపట్టిన మున్సిపాలిటి

*భూపాలపల్లి, అక్టోబర్02, ప్రభాతవార్త*

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటి ఆద్వర్యంలో కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, కమీషనర్ టి రాజేశ్వర్ పాల్గోని పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికుల సేవలను కొనియాడారు. మన అందరి కోసం పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. ప్రజలు సైతం వారు చేస్తున్న సేవలను గుర్తించటంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం కోసం సహకరించాలని కోరారు. కౌన్సిలర్ ముంజాల రవీందర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునిల్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# సింగరేణి అద్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం

*భూపాలపల్లి, అక్టోబర్02, ప్రభాతవార్త*

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఆద్వర్యంలో రామప్ప కాలనీలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంకు జనరల్ మేనేజర్ సయ్యద్ హాబీబ్‌హుస్సేన్ ముఖ్య అతిధిగా హాజరు కాగా గాంధీ జయంతిని పురస్కరించుకొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ ఏజంట్ వెంకటరమణ, ఐఈడి ఏజిఎం జోతి, కాలనీ వాసులు పాల్గోన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## విధులు బహిష్కరించిన పంచాయతీ కార్మికులు



*ములకలపల్లి, అక్టోబర్ 02 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికులకు గత 5 నెలలుగ పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో 20 గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ కార్మికులను అనేక పనులు చేపిస్తూ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, వేతనాలు పెంచి కార్మికులకు అండగా ఉంటామని అనేక హామీలు ఇచ్చారన్నారు. హామీలు పక్కన పెడితే గత 5నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని ఆ వేతనాలు కార్మికులకు ఇవ్వాలంటే నెలరోజులుగా సాంకేతిక లోపం ఉంది అందుకే కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో ఆలస్యమౌతుందని చెబుతున్నారన్నారు. దీంతో జీతాలు లేక కార్మికులు అర్థాకలితో అలమటిస్తున్నారని అన్నారు. తక్షణమే ఉన్నతస్థాయి అధికారులు స్పందించి గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని ఎడల పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిక్కుల శ్రీనివాసరావు, చిటికె రామకృష్ణ, గద్దల మహేష్, గుగులోత్ శంకర్‌రావు, బొబ్బిలి బాబూరావు, ప్రసాద్, కేశవ్, సంజీవరావు, మేకల రమేష్, రుక్మాదరావు, రత్న తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మునికి నివాళి అర్పించిన తాటి

*ములకలపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*



జాతిపిత మహాత్మ గాంధీ జయంతి పురష్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మహాత్మునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రం ములకలపల్లిలో గల మహాత్మగాంధీ విగ్రహానికి తాటి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తాటి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుబావుడు గాంధీజి ఆశయాలే భారతీయులందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సత్యం, అహింస, సామరస్య విధానాలు అవలంభించి స్వాతంత్ర్యం సమపార్జించడంలో ప్రజలందరికి ఆయన మార్గదర్శకంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తాటి అనుచరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



*ములకలపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

స్థానిక ఎస్ఐ రాజశేఖర్ గ్రామస్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ అపరచిత వ్యక్తులకు మీ ఫోన్‌లు ఇవ్వరాదని పేర్కొన్నారు. అదే విధంగా మీకు బహుమతి వచ్చింది, క్యాష్ ప్రైజ్ వచ్చింది అంటూ మిమ్మల్ని మోసం చేసి ఓటిపి చెప్పమంటారని కావున ఫోన్‌లో ఎవరికి ఓటిపిలు చెప్పవద్దని తెలిపారు. బ్యాంక్‌కు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉన్నా నేరుగా బ్రాంచ్‌లకు వెళ్ళి నివృత్తి చేసుకోవాలన్నారు. కావున ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచుకోవాలని ఎస్ఐ సూచించారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

# జీవాల పెంపకం లాభదాయకం -పశు వైద్యాధికారి రామకృష్ణ



*ములకలపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

పాడి గేదెలు, ఆవులు, మేకలు, కోళ్ల తదితర జీవాల పెంపకం రైతులకు అదనపు ఆదాయాన్ని ఇస్తాయని మండల పశువైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కంపగూడెంలో గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళ రైతుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ రైతులు వ్యవసాయంతో పాటు పాడి గేదెలు, మేకలు, కోళ్ళు వంటి జీవాలను పెంచడం ద్వారా పౌష్టికాహారం పొందడంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చున్నారు. కావున ఆసక్తి ఉన్నవారికి షెడ్‌లను ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించడంతో పాటు బ్యాంక్‌ల ద్వారా రుణాలను సైతం పొందవచ్చునని తెలిపారు. పాడి గేదెలకు, కోళ్ళకు క్రమంతప్పకుండా వ్యాక్సినేషన్ చేయించడంతో పాటు పశువైద్యశాఖ గర్భధారణ ఇంజక్షన్‌లను వేయించడం ద్వారా మేలు జాతి సంతతిని వృద్ధు చేయొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది సాగర్, సుజాత, మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ అంబాసిడర్‌లను తొలగించడం అన్యాయం



*ములకలపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

మండలంలో గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న అదనపు సిబ్బంది గ్రీన్ అంబాసిడర్‌లను తొలగించడం అన్యాయమని ఎఐటియుసి మండల కార్యదర్శి ఎస్‌కె జబ్బార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలో జగన్నాధపురం పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం డంపింగ్‌యార్డులో చెత్త, ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు వేరు చేయుటకు అదనపు సిబ్బందిని, గ్రీన్ అంబాసిడర్‌ల క్రింద మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో నియమించి నెలకు రూ.6వేల చొప్పున ఇస్తున్నారరాన్నరు. కాని వారిని ఈ మద్య అధికారులు వారిని పనులకు రావద్దని, మిమ్మల్ని తొలగిస్తామని అంటున్నారని దీంతో వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. వీరిని మరలా పనుల్లోకి తీసుకోవాలని లేని యెడల జిల్లా వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని ఇట్టి విషయాన్ని డిపిఓ, జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు ఇస్తామని అన్నారు. ఈ విషయంపై జగన్నాధపురం పంచాయతీలో ఎంపిఓను అడగ్గా నిధులు లేవని వారు సమాధానం చెప్పారని అన్నారు. ఇన్నిరోజులు పనిచేయించుకొని ఇప్పుడు నిధులు లేవని తొలగించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మధిరరూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను మధిర పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు.

మునిసిపాలిటీ కార్యాలయంలో...

మధిర మునిసిపాలిటీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. గాంధీ



చిత్రపటానికి మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ విద్యాలత వెంకటరెడ్డి, కౌన్సిలర్లు యన్నంశెట్టి అప్పారావు, యర్రగుంట లక్ష్మీ, గద్దల మాధురి, కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, మేనేజర్ ఉదయ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ రేవతి, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

టౌన్ పోలీస్‌స్టేషన్‌లో...

మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ఎస్ఐ ఎన్.సంధ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యం, అహింసా, సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటీష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గొప్ప యోధుడు గాంధీజీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మధిర సివిల్ ఆసుపత్రిలో...

మధిరలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాజా విజయ్‌కృష్ణ, డాక్టర్ మోదుగు వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీను, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ కార్యాలయంలో...

మధిర విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో జాతిపిత గాంధీజీ జయంతి వేడుకలను నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి ఏడీఈ అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏఈ రాజేశ్వరి, సబ్‌ఇంజనీర్ లావణ్య, సిబ్బంది శ్రీధర్, నరేష్, రామకృష్ణ, రోజామణి, కృష్ణకుమారి, వెంకన్నబాబు, రవి పాల్గొన్నారు.

భరత్ విద్యాసంస్థల్లో...

భరత్ కిడ్స్ అండ్ టెక్నో పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మహాత్మాగాంధీ



అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అహింసా మార్గం, స్వాతంత్ర్య పోరాటంలో యావత్ భారతదేశాన్ని ఒక తాటిపైకి తీసుకువచ్చి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చి తాను మాత్రం ఏ పదవికి ఆశపడకుండా చెప్పిన ఆశయాలను కట్టుబడిన ధన్యజీవి గాంధీజీ అని




కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు షేక్.పాషా, ఎన్.భవాని, ఎన్.రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో...

మధిర మండలం ఆత్కూరులోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బట్టా అంజన్‌బాబు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాదుల తుపాకీ గుండెకు బలైన మహానుభావుడు గాంధీజీ అని ఆయన ఆశయాలను విద్యార్థి దశనుంచే అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చందు, ఉపాధ్యాయులు చిన్నా, దివ్య, మంజుల పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల వెంకటరమణగుప్తా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం పేరు చెబితే చాలు గుర్తొచ్చేది మహాత్మాగాంధీనేనని, తన ప్రాణాన్ని సైతం స్వాతంత్ర్యం కోసమే అర్పించారని అందుకే గాంధీ జయంతిని స్ఫూర్తివంతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ శీలం విద్యాలత, కౌన్సిలర్లు కోనా ధనికుమార్, యర్రగుంట లక్ష్మీ, కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, భరత్ వెంకటరెడ్డి, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్‌కుమార్, తేజావత్ బాలూనాయక్, బొమ్మకంటి హరిబాబు, ఆవుల శ్రీనివాస్, అద్దంకి రవికుమార్, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, చలివేరు బుచ్చిరామయ్య, బోడేపూడి గోపినాథ్, ఆదూరి శ్రీనివాస్, కోరంపల్లి చంటి, షేక్.ఫయాజ్, బాజీ, జహంగీర్, పత్తేపురపు సంగయ్య, మాగం ప్రసాద్, మోదుగు బాబు, రామారావు, ఆదిమూలం శ్రీనివాస్, తలుపుల వెంకటేశ్వర్లు, సంపసాల రామకృష్ణ, బొల్లెద్దు రాజేందర్, రంగా



శ్రీనివాసరావు, యర్రగుంట రమేష్, తన్నీరు రామకృష్ణ, కోట నాగరాజు, నూర్ మహ్మద్, గద్దం ప్రశాంత్, మైలవరం చక్రీ, కోనా నర్సింహారావు, సూర్యదేవర కోటేశ్వరరావు, తోట సాయి, షేక్.జాకీర్, గౌసుద్దీన్, దోర్నాల సునీల్, బండారు నర్సింహారావు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో...

మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మల్లాదద హన్మంతరావు అధ్యక్షతన మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, చేకూరి శేఖర్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ ఆశయాలు నెరవేరాలంటే ప్రస్తుత రాజకీయ నాయకులు వారి అడుగుజాడల్లో నడవాలని ఆవిధంగా నడిచిన నాడే గాంధీజీకి మనం అర్పించేది ఘనమైన నివాళులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెరుకూరి కృష్ణారావు, వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు, రాణి, పాశం రామనాథం, గద్దం రమేష్, వాసిరెడ్డి ఈశ్వరరావు, అంగడాల గోపి, అంగడాల పార్వతి, చెన్నం స్వామి, వీరవల్లి కోటేశ్వరరావు, గద్దం మల్లికార్జున్, కేశవపట్నం రామయ్య, చట్టు వెంకటేశ్వర్లు, బి.రాయప్ప పాల్గొన్నారు.


బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. స్థానిక కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు కటికల సత్యనారాయణరెడ్డి, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, వంకాయలపాటి నాగేశ్వరరావు, భువనగిరి నారాయణరావు, కపిలవాయి జగన్మోహన్‌రావు, ఉమామహేశ్వరరావు, పరిశా శ్రీనివాసరావు, నాగులవంచ రామారావు, ఆళ్ల నాగబాబు, ఖురేషి, గుగులోతు కృష్ణ, బీదిరాల రాంబాబు, కోట కోటి, కొండ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థి

మధిరరూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: గతనెల 29వతేదీన జరిగిన ఎస్‌జీఎఫ్ఐ జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో మధిరలోని శ్రీచైతన్య స్కూల్ పాఠశాల విద్యార్థి టి.ధీరజ్‌కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని శ్రీచైతన్య పాఠశాలల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. జిల్లాస్థాయిలో జరిగిన పోటీల్లో తమ పాఠశాలకు చెందిన టి.ధీరజ్‌కుమార్, డి.జశ్వంత్, ఎన్.భువిన్, ఏ.శ్రీజషిత్ పాల్గొన్నారు. వీరిలో ధీరజ్‌కుమార్ ఉత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని వివరించారు. ఈ సందర్భంగా ధీరజ్‌కుమార్‌ను పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, ప్రిన్సిపాల్ ఏ.భారతి, పీఈటీ ఎస్.జయాకర్, ఇన్‌చార్జ్ పీఈవో చిన్ని అభినందించారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పెన్షన్లు సకాలంలో అందిచండి



బోనకల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త: వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ కార్మికులకు, హెచ్ఐవి ఉన్న వారికి ఇతరత్రా పెన్షన్లు సకాలంలో అందజేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చిరునోముల గ్రామంలో గుంపుల జయరాజు అధ్యక్షతన సిపిఐ గ్రామ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. బతుకమ్మ, దసరా పండుగలు తెలంగాణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటారని, ఇటువంటి సమయంలో పెన్షన్‌దారులకు సకాలంలో పెన్షన్లు అందజేయకపోవడం బాధాకరమన్నారు. కొంతమందికి మూడు నెలలుగా సాంకేతిక లోపంతో పెన్షన్లు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సాంకేతిక లోపాలకు తావు లేకుండా సకాలంలో పెన్షన్లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు రోషన్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, నాయకులు ఏనుగు రవి కుమార్, కొంగల భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు.

## శాంతి నిలయంలో పండ్లు పంపిణీ



బోనకల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త: మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను బోనకల్‌లోని గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య మండల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెదే వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు చింతల చెర్వు కోటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు, టిడిపి మండలధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

స్థానిక శాంతి నిలయంలో ఆర్యవైశ్య మండల కమిటీ ఆధ్వర్యంలో వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేదే వెంకటేశ్వరరావు, గుర్రం నరేష్, చవట మధు, బచ్చు వెంకటేశ్వరరావు, పల్లపోతు వెంకట గోపాలరావు, కలవల బాబు, రాయపూడి శ్రీనివాస్, తెల్లాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై దాడులు అరికట్టాలి

మధిర అక్టోబర్,02 ప్రభాతవార్త : ఐద్వా అఖిల భారత మహిళా ప్రజాతంత్ర సంఘం మధిర మండల పట్టణ మహాసభ స్థానిక బోడేపుడి భవన్ నందు సాగి వెంకటరామ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు బండి పద్మ మాట్లాడుతూ దేశంలో నిత్యం మహిళలపై హింస జరుగుతుందని దానిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. మహిళలకు పని ప్రదేశంలో కుటుంబంలో బహిరంగ ప్రదేశాలలో వేధింపులకు గురవుతున్నారన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పనిలోనూ మహిళలు ఉన్నప్పటికీ మహిళా శ్రమ పట్ల వివక్ష చూపించడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు పయ్యావుల ప్రభావతి కొల్లేటి అరుణ ,గౌరరాజు ,ధనలక్ష్మీ, తేజావత్ వజ్రమ్మ, ఇతర నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# మార్కెట్ యార్డు చైర్మన్ నియామకం జరిగేనా..?

- ఎదురుతెన్నులు చూస్తున్న ఆశావహులు - అధికార పార్టీ నాయకుల్లో నో క్లారిటీ
- వర్గ విభేదాలతో తప్పని జాప్యం - మహిళలకే పట్టం దక్కేనా...?




**దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 2 ప్రభాతవార్త :** దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ లేక సంవత్సరాలు గడిచింది. నేటి నూతన ప్రభుత్వంలో వివిధ ప్రాంతాలలో మార్కెట్ కమిటీ చైర్మన్‌లను నియమించి దాదాపుగా నెలలు గడుస్తున్నాగానీ దమ్మపేట మార్కెట్ యార్డు పరిస్థితి ఆయోమంలో ఉంది. కారణం అనేక విధాలుగా చెప్పవచ్చు. నాడు నియోజకవర్గం నూతనంగా ఏర్పాటు జరిగినప్పుడు మొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ్యులు వగ్గెల మిత్రసేన హయాంలో సున్నం నాగమణి మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని అలంకరించారు. అప్పుడు ఐదు సంవత్సరాల కాలపరిమితి ఉంటుందా..? లేక రెండున్నర సంవత్సరాలేనా..? అనే మీమాంశంలో ఎట్టకేలకు దాదాపుగా మూడు సంవత్సరాల పై చిలుకు సున్నం నాగమణి కొనసాగారు. ఆ తర్వాత టిఆర్ఎస్ పాలనలో తాటి వెంకటేశ్వర్లు ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు ములకలపల్లి మండలానికి చెందిన చవిటిగూడెం నివాసి తానం లక్ష్మీ దాదాపుగ రెండున్నర సంవత్సరాలు చైర్మన్ గా , వైస్ చైర్మన్ గా కొయ్యల అమ్ముతరావు కొనసాగారు. ఆ తర్వాత మెచ్చా నాగేశ్వరరావు ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు మార్కెట్ యార్డు చైర్మన్ నియామకాలు జరగలేదు. కోర్టులో ఉన్న కొన్ని అనివార్య కారణాల దృష్ట్యా జాప్యం జరిగింది. నాటి కాలంలో మొత్తం సెక్రటరిల దే పాలనా వ్యవస్థ ఉండేది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు ఈ విషయంపై దృష్టి సారిస్తున్నారా..? లేదా..? అనే విషయాలు అధికార పార్టీ సీనియర్ నాయకుల్లోనూ, క్రొత్త నాయకుల్లోనూ అంతర్మధనం రేకెత్తిస్తుంది. ఈ విషయమై స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఎటువైపు మొగ్గు చూపకపోవడంతో నియామకాల్లో జాప్యం ఏర్పడక తప్పడం లేదు. ఇప్పటికే వివిధ మార్కెట్ యార్డుల్లో ఆయా ఎంఎల్ఏ లు వారి అనుచర గణాలకు మార్కెట్ చైర్మన్ పదవులను ఏకగ్రీవంగా నియమించారు. అదే మాదిరిగా దమ్మపేట యార్డు కూడా చేస్తారని ఆశావహులు ఎదురుచూస్తున్నారు. కానీ జాప్యం తప్పడంలేదు. ఈ మార్కెట్ యార్డు పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి. అశ్వారావుపేట, దమ్మపేట, ములకపల్లి మండలాలు. దాదాపుగా వీటి నుండి రైతాంగం యార్డుకు అధికమొత్తంలోనే పన్నుల రూపంలో ఆదాయం సమకూరే పరిస్థితి ఉంది. అందుకే ఈ యార్డు పైన అందరి దృష్టి ఉందని కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు చర్చించుకుంటున్నారు.

**క్లారిటీ ఇవ్వని అధినాయకులు :** సహజంగా శాసనసభ్యులు పరిధిలో మార్కెట్ యార్డు చైర్మన్ నియామకం ఉంటుందనుకుంటే గనుక , ఎంఎల్ఏ జారె ఆదినారాయణ ఇటీవల జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఓ సామాజిక వర్గానికి చైర్మన్ పదవి ఇవ్వబోతున్నట్లు సూచాయగా ప్రకటించారు. ఆ మాటల్లో పరామార్ధం గ్రహించిన మరొక వర్గానికి చెందిన కొందరు ఆశావహ నాయకులు దానిని రాద్ధాంతం చేసి రచ్చ చేస్తున్నారని మరిక వర్గానికి చెందిన కొందరు సీనియర్ కాంగ్రెస్ అభిమానులు మండిపడుతున్నారు. ఎట్టకేలకు స్థానికంగా ఉన్న అధినాయకుల దగ్గర ఈవిషయం చర్చించుకున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఒక వర్గానికి ఇస్తే మరిక వర్గంతో భవిష్యత్తులో పార్టీకి నష్టం జరుగుతుందేమో అనుకొని ఎవరికి వారు మీమాంశంలో ఉన్నట్లు క్లారిటీ ఇవ్వకపోవడంపై స్పష్టంగా అర్థం అవుతుంది.

**మహిళలకే పట్టం దక్కేనా..?**

మహిళకు మళ్ళీ పట్టం కడితే అసలకే గొడవలు ఉండవనే చర్చలు కూడా జరుగుతున్నాయి. ఇప్పటికే నేనంటే నేను అన్నట్లుగా ఎవరికి వారే బయట ప్రచారాలు చేసుకుంటూ , తనకే పెద్దనాయకులు భరోసా ఇచ్చారని చెప్పుకుంటూ తిరిగే ఆశావహులకు మళ్ళీ కళ్ళెం పడేలా ఉంది. పార్టీకోసం అహర్నిశలు శ్రమించి, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మా కుటుంబం త్యాగం చేసిందని ఒక వర్గానికి చెందిన వారంటే, మరొక వర్గంలో తన అధినాయకుడి మాట కాదని ఎవరన్నా తోక జాడిస్తే అప్పుడు అసలు సంగతి ఉంటుందంటూ మరొక వర్గానికి చెందిన కొందరు ఆశావహులు ధీరాలు చేస్తున్నారు. అసలే వచ్చేది స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి. ఎవరిని కాదంటే ఎవరితో ఏ ముప్పు వస్తుందోనని అధినాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఎవరికీ కాకుండా మళ్ళీ మహిళకే ఇస్తే ఏ గొడవ ఉండదనే అభిప్రాయం తో అధినాయకులు ఉన్నట్లు సమాచారం. చూద్దాం చివరికి ఏం జరుగుతుందో....?

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

విధులు బహిష్కరించిన పంచాయతీ కార్మికులు

**ములకలపల్లి, అక్టోబర్ 02 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికులకు గత 5 నెలలుగ పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో 20 గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీవర్కర్స్ కార్మికులను అనేక పనులు చేపిస్తూ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, వేతనాలు పెంచి కార్మికులకు అండగా ఉంటామని అనేక హామీలు ఇచ్చారన్నారు. హామీలు పక్కన పెడితే గత 5నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని ఆ వేతనాలు కార్మికులకు ఇవ్వాలంటే నెలరోజులుగా సాంకేతిక లోపం ఉంది అందుకే కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో ఆలస్యమౌతుందని చెబుతున్నారన్నారు. దీంతో జీతాలు లేక కార్మికులు ఆర్థికలితో అలమటిస్తున్నారని అన్నారు. తక్షణమే ఉన్నతస్థాయి అధికారులు స్పందించి గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని ఎడల పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిక్కుల శ్రీనివాసరావు, చిటికె రామకృష్ణ, గద్దల మహేష్, గుగులోత్ శంకర్‌రావు, బొబ్బిలి బాబూరావు, ప్రసాద్, కేశవ్, సంజీవరావు, మేకల రమేష్, రుక్మాదరావు, రత్న తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ అంబాసిడర్‌లను తొలగించడం అన్యాయం

**ములకలపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** మండలంలో గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న అదనపు సిబ్బంది గ్రీన్ అంబాసిడర్‌లను తొలగించడం అన్యాయమని ఎఐటియుసి మండల కార్యదర్శి ఎస్‌కె జబ్బార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలో జగన్నాధపురం పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం డంపింగ్‌యార్డులో చెత్త, ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు వేరు చేయుటకు అదనపు సిబ్బందిని, గ్రీన్ అంబాసిడర్ల క్రింద మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో నియమించి నెలకు రూ.6వేల చొప్పున ఇస్తున్నారరాన్నరు. కాని వారిని ఈ మద్య అధికారులు వారిని పనులకు రావద్దని, మిమ్మల్ని తొలగిస్తామని అంటున్నారని దీంతో వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. వీరిని మరలా పనుల్లోకి తీసుకోవాలని లేని యెడల జిల్లా వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని ఇట్టి విషయాన్ని డిపిఓ, జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు ఇస్తామని అన్నారు. ఈ విషయంపై జగన్నాధపురం పంచాయతీలో ఎంపిఓను అడగ్గా నిధులు లేవని వారు సమాధానం చెప్పారని అన్నారు. ఇన్నిరోజులు పనిచేయించుకొని ఇప్పుడు నిధులు లేవని తొలగించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## వయో వృద్ధులు చట్టాల పట్ల అవగాహన కల్గి ఉండాలి

- మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి



**మధిర అక్టోబర్,02 ప్రభాతవార్త :** వయోవృద్దులు వారి సంక్షేమం కోసం చేసిన చట్టాల పట్ల అవగాహన కల్పించుకుని వారి హక్కులను సంరక్షించుకుంటూ సంతోషంగా భావి జీవితాన్ని గడపాలని మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్‌రెడ్డి కోరారు. వయోవృద్దుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మధిర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధవారం పారుపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసి అవగాహన సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వయోవృద్దులందరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండి, తమ హక్కులను సంరక్షించుకుంటూ ఆనందంగా జీవించాలని కోరారు. సంఘ సభ్యులు వీరభద్రం, ఇతరులు కొందరు వ్యక్తం చేసిన సమస్యలకు చట్టబద్దమైన పరిష్కారాను సూచించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. గత పది సంవత్సరాలుగా సంఘం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహింపబడుతున్న ఉచిత హోమియో వైద్య శిబిరంను జడ్జి సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాధవరపు నాగేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం బాధ్యులు హ్యూమన్ రైట్స్ సంఘం బాధ్యులు పేషంట్స్ పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు షీటీం విధులు, సైబర్‌క్రైమ్స్ అవగాహన

- అవగాహన కల్పించిన పట్టణ సీఐ సంజీవరావు



**భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం మారుతి నర్సింగ్ కాలేజీని సందర్శించారు. అక్కడ ఉన్న పరిస్థితులు ఎలా ఉన్నాయని తెలుసుకొని విద్యార్థినిలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వై.సంజీవరావు మాట్లాడుతూ.. షీ టీం విధులపైన విద్యార్థులందరికీ, సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు. విద్యార్థులను ఎవరైనా కాలేజీకు వచ్చే సమయంలో రోడ్డు మీద ఆకతాయిలు వెంటపడినా, వేధించిన స్ట్రీట్ హారాస్మెంట్ ఎవరైనా చేసిన వెంటనే పోలీసులను సంప్రదించాలని, ఆకతాయిలకు చర్యలు తప్పవు అని స్పష్టంగా వారికి తెలియజేశారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ గురించి అత్యధికంగా జరుగుతున్న నేరాల గురించి భద్రాచలంలోని స్టాక్ పెట్టుబడి మోసం, రైతుల రుణమాఫీ నకిలీ కాల్స్ మోసాలు, డ్రగ్స్ పార్సిల్ గురించి నకిలీ పోలీసు వీడియో కాల్, పార్ట్‌టైం జాబ్ మోసం లాటరీ మోసం, ఏపీకే మోసం, ఎస్‌బీఐ బ్యాంక్ ఖాతాల పునరుద్ధరణ మోసం మొదలైనవి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1930 వద్ద గోల్డెన్ అవర్‌కు కాల్ చేయడం యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు విజయలక్ష్మి, పీవీఎన్ రావు, కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాతిపిత మహాత్మాగాంధీకి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



**ఖమ్మం,అక్టోబర్ 2, ప్రభాతవార్త:**
జాతిపీత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ సత్యం అహింస మార్గాలతో మన దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మాగాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. మనలో ఉన్న అసహనాన్ని అశాంతిని పారద్రోలేందుకు మహాత్మాగాంధీ బోధనలు ఎంతగానో దోహదపడతాయని, గాందీ మార్గదర్శకాలను మనమంతా పాటించాలని కలెక్టర్ తెలిపారు.



## చికెన్‌షాప్‌లకు జరిమానా

**ఖమ్మం,అక్టోబర్ 2,ప్రభాతవార్త:**
గాంధీ జయంతి సందర్భంగా ఖమ్మం నగర పాలక సంస్థ పరిదిలో ఉన్నటువంటి చికెన్‌షాపులు మటన్‌షాపులు, ఫిష్ షాపులు, వైన్‌షాపులు బుధవారం ఓపెన్ చేయవద్దని ఎటువంటి అమ్మకాలు చేయవద్దని మున్సిపల్ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. అయినా కొంతమంది చికెన్,మటన్‌షాపులు వాళ్ల ఓపెన్ చేసి అమ్మడం జరిగింది. ఓపెన్ చేసిన దుకాణాల దగ్గరికి మున్సిపల్ అధికారులు వెళ్లి జరిమానా విధించడం జరిగింది.

## కుతుంబాక కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఖమ్మంజిల్లా తొలి అధ్యక్షుడు కుతుంబాక బసవనారాయణ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం ఖమ్మం కార్పొరేషన్ మమత రోడ్‌లో కుతుంబాక శ్రీరామ్ నివాసంలో బసవనారాయణ కుటుంబ సభ్యులను ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పరామర్శించారు. బసవనారాయణ పెద్దకుమారుడు శ్రీనివాస్, చిన్నకుమారుడు డాక్టర్‌శ్రీరామ్‌లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుతుంబాక బసవనారాయణతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు. నామ వెంట బిఆర్‌ఎస్‌నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్‌రావు,తన్నీరు రవి,ప్రసాద్, నామ సేవా సమితి పాల్వంచ రాజేష్, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

# చిన్నారి కార్యక్రమాన్ని పిల్లల సంరక్షణకు వినియోగించాలి



**జిల్లా సంక్షేమ అధికారి కే.రాంగోపాల్‌రెడ్డి**

**చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098పై విస్తృత ప్రచారం**

**పసిపిల్లల సంరక్షణపై సంతకాల సేకరణ క్యాంపెయిన్ ప్రారంభించిన జిల్లా సంక్షేమ అధికారి**

**ఖమ్మం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**
పసిపిల్లల సంరక్షణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చిన్నారి కార్యక్రమాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలని, పిల్లల సంరక్షణకు ప్రభుత్వం యంత్రాంగంతో పాటు ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా సంక్షేమ అధికారి కే.రాంగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి, ఖమ్మం రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్‌డెస్క్ దగ్గర గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సంక్షేమ శాఖ అద్వర్యంలో చైల్డ్‌హెల్ప్‌లైన్ కట్టుదిట్టంగా పనిచేస్తుందని, పిల్లల అక్రమ రవాణా, లైంగిక వేదింపులు, బాల్యవివాహాలు, ఆన్‌లైన్ వేదింపులు, మాదకద్రవ్యాలు మొదలగు అంశాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్1098కు అందించాలన్నారు. పిల్లల శారీరక మార్పులు, గుడ్ టచ్ బాడ్ టచ్‌పై అవగాహనను చిన్నారి కార్యక్రమం ద్వారా కల్పించనున్నట్లు సంక్షేమ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారతరాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణువందన, స్త్రీశిశు సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్వహించనున్న దృవపత్రాల పరిశీలనకు హాజరుకావాలి

**గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎన్.విజయలక్ష్మి**

**ఖమ్మం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి డీఎస్సీ 2008 నందు విజయవంతం కాని ప్రభావిత బిఈడి ఐటిడిఏ ప్రాంత అభ్యర్ధులకు కాంట్రాక్టు పద్దతి క్రింద నియామకానికై అక్టోబర్ 3న గురువారం స్థానిక ఆర్‌టిఓ కార్యాలయం వెనుక ఉన్న గిరిజన భవన్‌లో ఉదయం 9.30గంటల నుండి దృవపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎన్.విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్ధులు ఒరిజినల్ దృవీకరణ పత్రాలతో పాటుగా, ఒక సెట్ దృవీకరించిన నకలు ప్రతిని వెంట తీసుకొని రావాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వయోవృద్దులకు అండగా న్యాయసేవా సంస్థ

**ఖమ్మంలీగల్, అక్టోబర్ 2,ప్రభాతవార్త:**
వయోవృద్దుల రక్షణ పోషణ, వారి ఆరోగ్య సంరక్షణ విషయాల పట్ల జిల్లా న్యాయసేవాధికార సంస్థ వయోవృద్దులకు అండగా ఉంటుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.వి.చంద్రశేఖర్‌రావు అన్నారు. బుధవారం గాంధీజయంతి సందర్భంగా ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలోని వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయసేవా సంస్థ వృద్దులకు అండగా ఉంటుందని వృద్దులకు, పోషణకు పిల్లలు నిరాకరించినట్లయితే న్యాయసేవా సంస్థ ద్వారా తగిన న్యాయ సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం పర్యవేక్షకులు శ్రీధర్ పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



## నేటి నుంచి శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 2 ప్రభాతవార్త :**
దుష్టులకు భయంకరి,శిష్టులకు అభయంకరి, ఆదిపరాశక్తి అమ్మవారి "శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు"ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గురువారం నుంచి ప్రారంభించేందుకు సన్నద్ధమయ్యారు ఖమ్మం,మధిర,సత్తుపల్లి,తల్లాడ,వైరా,తదితర ప్రాంతాల్లో ఉత్సవాలను నిర్వహించనున్నారు, .నగరంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ,జమ్మిబండ స్తంభాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం (గుట్ట),వరప్రదాత షిర్డిసాయిబాబా మందిరం ,బురహాన్‌పురం,రోటరినగర్,నరసింహస్వామి టెంపుల్ రోడ్డు,రజక వీధి, నాయుడుపేట,ఎన్టీఆర్ మార్గ్, గట్టయ్యసెంటర్,బస్ డిపో రోడ్డు,సారధినగర్,రిక్కాబజార్ అంబభవానీ ఆలయంలో ,కాల్వొడ్డు శివదుర్గా మందిరం,జమ్మిబండ,శుక్రరావుపేట ,శారద దేవాలయం,కవిరాజ్ నగం,పెద్దతండా తదితర బజార్‌లలో నవరాత్రుల సందర్భంగా భారీ సెట్టింగ్‌లతో చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. మొదటిరోజు బాలత్రిపుర సుందరిదేవి అలంకరణ నిర్వహించారు. ఈనెల 3 నుంచి 9 తేది వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు.ఒక్కో రోజు ఒక్కోక అలంకరణతో అమ్మవారికి పూజలు చేస్తారు.3న బాలత్రిపురసుందరీదేవి అలంకరణ 4న గాయత్రీదేవి అలంకరణ,5న అన్నపూర్ణదేవి ,6న మహలక్ష్మి అవతారం,7న లలితదేవి ,8న సరస్వతిదేవి,9న ధనలక్ష్మి అలంకారం,10న దుర్గా అమ్మ ,11 న శ్రీమహకాళికదేవి అలంకరాం నిర్వహిస్తారు.

## మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**ఖమ్మం,అక్టోబర్ 2, ప్రభాతవార్త:**



మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం కొరకు అనేక మంది నాయకులు ప్రజలు ఎన్నో త్యాగాలు చేసి బ్రిటిష్‌వారిపై వీరోచితంగా పోరాడారని, అందులో మహాత్మాగాంధీ మహానీయులు, ప్రముఖులన్నారు. హింస మార్గం ద్వారా కాకుండా సత్యం, అహింస ద్వారా దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందని గుర్తించి అనేక సమస్యలు వచ్చినప్పటికి చివరి వరకు అవే సిద్దాంతాలను విశ్వసించి మన దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానీయులు మహాత్మగాంధీ అని అన్నారు. మహాత్మాగాంధీ తన జీవితంలో పాటించిన ఆదర్శాలు, ఆశయాలను భావితరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్‌ల సూపరింటెండెంట్‌లు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :*



జాతిపిత మహాత్మగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో మహాత్మగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహాత్ముడి ఆశయాలు భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తొలుత మహాత్ముడి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని బాటలో నడవాలి

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :*



ప్రతిఒక్కరు జాతిపిత మహాత్మాగాంధీ బాటలో నడవాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం పీకేఓసీ ఏజెంట్ ఆఫీసు నందు నిర్వహించిన గాంధీజయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా అన్నిఏరియాల్లో స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఇంటి పరిసరాలతో పాటు అన్ని గనులు డిపార్టుమెంట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పాటుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పీకేఓసీ పీవో టి.లక్ష్మీపతిగౌడ్, కేపీయూజీ పీవో టి.వీరభద్రరావు, డీజీఎంలు ఎస్.రమేష్, కె.వెంకట్రావు, ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, ఇంజనీరు వీరభద్రుడు, కేపీయూజీ మేనేజర్ డి.వెంకటేశ్వర్లు, సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ఓంకార్‌బాబు, ఎస్టేట్స్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్. వి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

*అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :*



మణుగూరు ప్రభుత్వ గిరిజన బాలుర డిగ్రీ కళాశాలలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాలతో పాటు మిట్టగూడెం తదితర ప్రాంతాల్లో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని జీవితమే మార్గదర్శకం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :*



జాతిపిత మహాత్మాగాంధీ జీవితమే అందరికీ మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆయన బుధవారం అశ్వాపురం ప్రభుత్వ ఆయుర్వేధిక్ ఆస్పత్రి ఆవరణలో నిర్వహించిన మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహాత్మాగాంధీ జీవనవిధానం ప్రతిఒక్కరికీ ఆదర్శమన్నారు. అతిసామాన్య కుటుంబంలో జన్మించి ప్రపంచంలోనే అత్యున్నతమైన విశ్వవిద్యాలయం నుంచి లా డిగ్రీ పూర్తిచేశారని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో తెల్లవారిపై శాంతి, అహింసా మార్గాల ద్వారా స్వాతంత్ర్యం సాధించడంలో కీలకభూమిక పోషించారన్నారు. మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకంలో ఉన్న సౌకర్యాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని రైతులందరూ ఉపాధిహామీ పథకం ద్వారా మునగ సాగుచేయాలని, తేనెటీగల పెంపకం చేపట్టాలని అన్నారు. తద్వారా రైతులకు అధిక ఆధాయం చేకూరుతుందన్నారు. పుట్టగొడుగుల పెంపకం ద్వారా మంచిలాభాలు సాధించవచ్చునన్నారు. పశువుల కొట్టాలను నిర్మించుకొని వాటి నిర్వహణ ఖర్చులను ఉపాధిహామీ పథకం ద్వారా ఆరునెలల్లో పొందవచ్చునని తెలిపారు. రైతులు పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటుచేసుకొని వర్షపునీటిని సంరక్షించుకుంటే పొలాల్లో బోర్లు ఎప్పటికీ ఎండిపోవన్నారు. నీటి కుంటల్లో రైతులు చేపలు పెంచుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునన్నారు. ఈ సందర్భంగా స్థానిక వృద్ధాశ్రమంలోని వృద్ధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, డీఎల్‌పీవో సుధీర్, ఆయుర్వేద ఆస్పత్రి డాక్టర్ అరుణ, తహశీల్దార్ స్వర్ణ, అటవీశాఖ అధికారి సిద్ధబోయిన రమేష్, ఎంపీడీవో గంటా వరప్రసాద్, ఎంపీవో ముత్యాల రావు, పంచాయతీ కార్యదర్శులు దాసరి మల్లేశం, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :*

మణుగూరు మండలంలో జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి డీఎస్పీ రవీందర్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీజయంతి వేడుకలను ఘనంగా జరిపారు. మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మణుగూరు తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో గాంధీజయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలు పార్టీల నాయకులు, స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**- అశ్వాపురం మండలంలో**



మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఒరుగంటి భిక్షమయ్య మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్‌బాబు, బట్టా సత్యనారాయణ, తూము వీరరాఘవులు, చంచల రాము, ఆవుల రవి, సోంది రమేష్, మోసిన్, ఎల్లబోయిన కుమార్, పారూక్‌పాషా, భూక్యా కాలిదాసు, విజయ్, మాదినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఉత్సాహంగా ఎంగిలిపూలు

**- బతుకమ్మల వద్ద ఆటాపాటలతో మహిళల సందడి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :*



మణుగూరు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం మహిళలు ఆనందోత్సాహాల నడుమ ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఆటపాటలతో బతుకమ్మల వద్ద మహిళలు సందడి చేశారు. మండలంలోని పీవీకాలనీ, బాంబేకాలనీ, సమితిసింగారం, కూనవరం, ముత్యాలమ్మనగర్, పగిడేరు, చిక్కుడుగుంట, రామానుజవరం, విజయనగరం, మున్సిపాలిటీలోని సుందరయ్యనగర్, గాంధీబొమ్మసెంటర్, పైలెట్‌కాలనీ, శేషగిరినగర్, శివలింగాపురం, బాపనకుంట, కమలాపురం, చినరావిగూడెం గ్రామాల్లో మహిళలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టేలా కొత్తవస్త్రాలు ధరించి బతుకమ్మలను ఎత్తుకొని వచ్చి ఆయా ప్రాంతాల్లో ఒకదగ్గర పెట్టి బతుకమ్మల వద్ద ఆడిపాడారు. అత్యంత ఉత్సాహంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను నిర్వహించి ఆప్యాయత, అనురాగాల నడుమ బతుకమ్మలను గ్రామాల్లోని చెరువులు, కుంటలు, వాగుల్లో వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## కేజీ వీల్స్ అపహరించిన వ్యక్తి అరెస్ట్

*దేవరుప్పుల, అక్టోబరు 2 (ప్రభాతవార్త) :*

కేజీవీల్స్‌ను అపహరించిన వ్యక్తిని అరెస్ట్‌చేసి కేజీవీల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండలకేంద్రంలో గతనెల 21న సీతారాంపురం గ్రామ శివారులో వాన్నెకాల భీమేష్ సీతారాంపురం గ్రామానికి చెందిన రైతు వ్యవసాయ బావి వద్ద కేజీవీల్స్ పెట్టగా వాటిని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా దర్యాప్తులో భాగంగా బుధవారం గొల్లపల్లి క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా టాటాఏస్ ట్రాలీ లో కేజీవీల్స్ ఉండగా కామారెడ్డి గూడెం గ్రామానికిచెందిన తీగల సురేష్ అనే వ్యక్తి వాటిని వేసుకొని అమ్ముదానికి వెళ్లతుండగా పట్టుకుని నిందితుడిపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. తనిఖీలో హెచ్‌సీ సదయ్య, కానిస్టేబుల్స్ మసూద్, యాకేష్, యాకూబ్, భాస్కర్ పాల్గొన్నారు.

## వాగ్వివాదాలతో కొనసాగిన గ్రామ సభ

*చెన్నారావుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త*

మండలంలోని ఖాదర్‌పేట గ్రామ సభ వాగ్వివాదాలతో కొనసాగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి వీరన్న ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఉపాధిహామి పనుల గుర్తింపు, బతుకమ్మ ఏర్పాట్లు తదితర వంటి విషయాలపైన చర్చించసాగారు. ఈ క్రమంలో గతంలో చేసిన పెండింగ్ బిల్లులు రావాలంటూ మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి సభలో మాట్లాడారు. ఇందుకు అక్కడే ఉన్నా అధికార పార్టీ నాయకులు ఖండించారు. గ్రామంలోని స్వర్గరథం వాహనం నిరూపయోగంగా ఉందని మరమ్మత్తుల పేరుతో మాజీ సర్పంచ్ ఇల్లిల్లు వాడుకున్నాడని ఆరోపించారు. అలాగే ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సైతం పనిచేయడం లేదని అవి ఎక్కడ ఉన్నాయో తెలువడం లేదన్నారు. ఈ క్రమంలో అటు బిఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కాగా స్వర్గరథం రిపేర్ చేశానని అట్టి డబ్బులు తనకు రావాలని అంతేగాక లక్ష 50వేల రూపాయలు గ్రామ పంచాయతీ నుండి రాకుండా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. గ్రామాభివృద్ధి కోసం పనిచేశామన్నారు. కాగా దీనిపై అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం బతుకమ్మ ఏర్పాట్లు, ఈజీఎస్ పనులపై కార్యదర్శి సభలో చర్చలు చేపట్టి ముగించారు. ఇందులో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ మహేందర్, మధు, వేణు, సాయిబాబా తదితరులు ఉన్నారు.



# ఏకలవ్య స్కూల్‌లో బంగారు భవిష్యత్తు

*టేకులపల్లి, ప్రభాతవార్త, ఆక్టోబర్ 02:* ఏకలవ్య స్కూళ్లలో విద్యార్థులు ఉన్నతమైన విద్యతో నేర్చుకోని అత్యున్నత స్థాయికి ఎదగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లి మండలంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ జార్ఖండోలో నిర్వహించిన దేశంలో ఏకలవ్య స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా వర్చువల్ పద్ధతిలో స్విచ్ ఆన్ చేసి ఏకలవ్య స్కూల్ ప్రారంభించారు.ఇందులో భాగంగా టేకులపల్లి ఏకలవ్య స్కూల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ...ఏకలవ్య స్కూల్ రావడం ఆదివాసి గిరిజనుల అదృష్టంమని విద్యార్థులకు నాణ్యమైన విద్య ఏజెన్సి ప్రాంతాల్లో అందుతుందని అన్నారు.ఏకలవ్య



స్కూల్ గిరిజన విద్యార్థుల భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని అన్నారు. ఆదివాసి గిరిజనల కోసం దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఏకలవ్య స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్‌ను ఉచితంగా అందిస్తుందని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు దేశానికి పేరుతేవలని పోత్సహించిచారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఆర్‌సీఓ నాగార్జున, ఓ ఎస్‌డీ హైదరాబాద్ కృష్టారావు, ఏ ఈ సీడబ్ల్యుడి చంద్రరావు, సీఐ తాటిపాముల సురేశ్, బిఎస్ఎన్ఎల్ అధికారి సక్రు, డీఎస్పీ చంద్రభాను, నేషనల్ ఇన్ఫర్మేషన్ అధికారి ప్రిన్సిపాల్ నిశాంత్ పాల్గొన్నారు.

===

## క్రాంతి జూనియర్ కళాశాలలో మహాత్మాగాంధి జయంతి వేడుక




*వైరా, అక్టోబర్02,ప్రభాతవార్త:* స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధిజి చిత్రపటానికి విద్యాసంస్థల చైరనమన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచానికి అహింస సిద్ధాంతాన్ని నేర్పిన మహానీయుడు గాంధి అని భారతదేశ స్వాతంత్ర్య సముపార్జన తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి అని, అందుకే దేశ ప్రజలందరూ జాతిపితగా పిలుచుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా దేశ రెండో ప్రధాని జై జవాన్ జై కిసాన్ నినాదకర్త లాల్‌బహుదూర్‌శాస్త్రి జయంతి కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైరనమన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, అధ్యాపకులు వేణు, చైతన్య, నాగలక్ష్మి, స్పందన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఇల్లెందులో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఇల్లెందు పట్టణంలోని పురపాలక కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు రూ.5లక్షల హెల్త్‌కార్డు భీమా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ ఆశాయాల సధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మహాత్మా గాంధీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ అనసూయ, మేనేజర్ అంకుశ్‌షావలి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: డాక్టర్ కాపా




*వైరా, అక్టోబర్02,ప్రభాతవార్త:* సమాజంలో మహిళలందరూ అన్ని రంగాల్లో ముందుండాలని స్వయంసేవతో ముందుకెళ్లాలని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మహిళా కోఆర్డినేటర్ గద్దె నీరజ సహకారంతో వైరాకు చెందిన దూదిపాళ్ళ బేబికి కుట్టుమిషన్‌ను డాక్టర్ మురళీకృష్ణ చేతుల మీదుగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో బుధవారం అందించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాజకీయాల్లో సమాజ సేవలో ముందున్నారని స్వయంసేవతో వ్యాపార రంగంలో కూడా సేవలందిస్తున్నారని ముందుకు వెళుతున్నారని అన్నారు. ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని తద్వారా సమాజంలో సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్,కోశాధికారి మరికంటి రాంగోపాల్‌దాస్, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, చెరుకూరు శ్రీనివాసరావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, దొడ్డా సుధాకర్, మిట్టపల్లి రాఘవరావు, గద్దె వినయ్, సౌమ్య, తేజ, సాహిత్, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* గాంధీ జయంతి వేడుకలను ఇల్లెందులో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆమ్‌బజార్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దిండిగాల రాజేందర్, సిలివేరు సత్యనారాయణ, దేవిలాల్, శీలం రమేశ్,అజ్మీర బావుసింగ్, హుస్సేన్, అబ్దుల్ నభి, గిన్నారపు రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



*టేకులపల్లి,ప్రభాతవార్త, ఆక్టోబర్ 02:* టేకులపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరాబాబు, ఎమ్మార్వో నాగభావని, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో బతుకమ్మ వేడుకలు



*టేకులపల్లి, ప్రభాతవార్త, ఆక్టోబర్ 02:* టేకులపల్లి మండల వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను మొదటి రోజున మహిళలు పెద్దఎత్తున పాల్గొని బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఇల్లందు ఎమ్మెల్యే కోర కనకయ్య టేకులపల్లి బస్టాండ్ సెంటర్, రామాలయం వద్ద పాల్గొని పూజలను నిర్వహించారు.

## వాగులో కొట్టుకుపోయిన ఎడ్లబండి..వ్యక్తి మృతి

*టేకులపల్లి,ప్రభాతవార్త, ఆక్టోబర్ 02:* టేకులపల్లి మండలంలోని బుధవారం భారీ వర్షానికి వాగు ఆకస్మికంగా రావడంతో అప్పుడే చేను నుంచి ఇంటికి ఎడ్ల బండిపై వస్తున్న క్రమంలో ఎడ్డబండితో సహ ముగ్గురు కొట్టుకోనిపోయారు. వివరాల్లోకి వెళ్తె...టేకులపల్లి మండలంలోని కోత్తతండా పంచాయతీకి చెందిన ఆంగోత్ గాంధీ తన భార్య రజిత, మరోక మహిళ లకావత్ విజయలు కలిసి ఎడ్లబండి దాటుతుండగా అదే సమయంలో పైనుంచి లక్ష్మిపురం రాళ్ళవాగు ఆకస్మికంగా ప్రవాహం రావడంతో వాగులో ఎడ్లబండి కొట్టుకోనిపోయింది. బండిపై ఉరజిత, లకావత్ విజయలను స్థానికుల ఒడ్డుకు చేర్చడంతో సురక్షితంగా కాపాడారు. గాంధీ వాగులోనే ఎడ్లబండిపై ఉండడంతో మృతి చెందాడు.



## రాహుల్ గాంధీపై కేటార్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:* హైడ్రాకు, రాహుల్ గాంధీకి ఏం సంబంధమని, అసలు కేటీఆర్ సోయి ఉండే మాట్లాడుతున్నారా, హైడ్రా విషయంలో రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఒకే ఊరిలో డియస్సీ సాధించిన ఆ నలుగురు

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 2 (ప్రభాతవార్త) :*

అదొక పల్లెటూరు. కనీసం రవాణా సౌకర్యం తో పాటుగా బస్సు సదుపాయం కూడా సక్రమంగా ఉండదు. ఐనా పట్టువదలని విక్రమార్కుని వలె ఒకటి సాధించాలని పట్టుదల వారిని వెంటాడుతుంది. బ్రతుకు పోరాటం చేయలేని నిరుపేద కుటుంబీకులైనప్పటికీ విద్యలో అత్యంత ప్రావీణ్యం గల ప్రతిభావంతులు. వారి కష్టమే నేడు వారికి బాసటగా నిలిచింది. వారి సుదీర్ఘ కలలను సాకారం చేసింది. ఫలితంగా ఆ నలుగురి పై ఊరు ,వాడ ప్రజలనుండి ప్రశంసల జల్లు కురిసింది. అభినందనలు తెలిపేందుకు ఎందరో నేడు ఆ గ్రామానికి చేరుకుంటున్నారు. కష్టపడితే ఫలితం ఏనాటికైనా దక్కుతుందనడానికి నిదర్శనమే ఈ చిన్న వార్త కథనం మీకోసం అందించే ప్రయత్నం.

ఆ నలుగురు ఎవరు. ..? దమ్మపేట మండలంలోని గణేష్‌పాడు పంచాయితీలో ప్రభుత్వ ఉద్యోగులు అరకొర గా కనిపిస్తుంటారు. అందునా ఒకే కుటుంబం నుండి ఇద్దరు ఇద్దరు చొప్పున వరుసగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు లేరు. అటువంటి నిరాశ ఆ ఊరికి లేకుండా మేము సాధించామంటూ సగర్వంగా ఆ ఊరి పేరును పలువురిలో గుర్తింపు తెచ్చేలా చేశారు ఆ నలుగురు. ఇంతకీ ఎవరా నలుగురు...?గణేష్‌పాడుకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నూతుల కంటి వెంకన్నబాబు, నూతులకంటి శ్రీనివాసరావు వీరిద్దరు నూతులకంటి వెంకాయమ్మ,నారాయణ ల ముద్దుల కుమారులు.మరో ఇద్దరు ఎవరంటే మద్దిరాల కేశవ నర్సింహులు భార్య పుల్లమ్మ పెద్దకుమారుడు హరిబాబు భార్య నాగపుష్ప ,చిన్నకుమారుడు మద్దిరాల మహేశ్వరరావు లు . ఈ నలుగురు ఇటీవల వెలువడిన రాష్ట్ర డియస్సీ ఫలితాలలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారు. మరి కొందరికి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు లేరనే పదానికి అర్థం లేకుండా చేశారని గ్రామస్థులు అందరూ పండగ వాతావరణంలో భాణా సంచా కాల్చి సంబరాలు జరిపారు. వీరు ఈ స్థాయిలో విజయం సాధించడానికి పడరాని పాట్లు అన్ని ఇన్నికావని స్థానికులు చర్చించుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించక మానదు. ఎందుకంటే నిరుపేద రైతు కుటుంబం, అందునా రెక్కాడితేనే డొక్కాడని పరిస్థితిలో ఎన్ని అవరోధాలు ఎదురైనా తాము అనుకున్నది సాధించే వరకు వెనుతిరిగేదే లేదని ఉద్యోగం సాధించిన తీరు పలువురికి ఆనందాన్ని పంచింది. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు,గణేష్‌పాడుకు చెందిన న్యాయవాదులు గొంది మురళి,సంధ్యారాణి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, మాజీ వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కార్మికులకు వెంటనే లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలి



*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

కార్మికులకు వెంటనే లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలని మాజీ ఎంపీటీసీ యన్నం వెంకటేశ్వర్లు అన్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండల పర్యటనలో భాగంగా మోరంపల్లి బంజర్ నందు ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.జమలారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన బాటలో పైనిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు జి.రఘుకుమార్, గ్రామ పంచాయతీ కంప్యూటర్ సిబ్బంది, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



*దమ్మపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటలో మహాత్మగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు దారా నగేశ్వరావు ఆధ్వర్యంలో మల్కారం రోడ్‌లో గల గాంధీ విగ్రహానికి, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రిలు నడిపి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని దేశ సేవ కోసం సదా సిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ మహనీయుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఆదర్శ సమాజ నిర్మాణానికి పాటు పడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉడతనేని విశ్వేశ్వరరావు, అత్తులూరి పాపారావు, మాజీ వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, దారా ప్రసాద్, కక్కిరాల శివకృష్ణ, పసుమర్తి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

## మోరంపూడికి ఆలపాటి నివాళి



*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,2,ప్రభాతవార్త*

;మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మోరంపూడి వెంకటేశ్వరరావు అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు.బుధవారం ఆయన మృతదేహన్ని శ్రీరాంపురంలోని స్వగృహనికి తీసుకువచ్చారు.ఆయన పార్థీవ దేహానికి పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్రప్రసాద్ కాంగ్రెస్ నాయకులు కె.వి.ఆసత్యనారాయణ,దొడ్డ ప్రసాద్,అడపా రాంబాబు,నళ్ళగుళ్ళ సత్యనారాయణలతో వారి పార్థీవదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగఢ సానుభూతిని తెలియజేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ చిత్ర పటానికి పాలభిషేకం



*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,2,ప్రభాతవార్త*

;కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మాట్లాడి పామాయిల్ టన్నుకు 17,043 మద్దతు ధరకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల,రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే జారెలకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం కృతజ్ఞతతో వారి చిత్ర పటాలకు మొద్దులగూడెం ఎన్‌టిఆర్ రింగు సెంటర్లో పామాయిల్ రైతులు పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ చిన సత్యం,మోరంపూడి వెంకటేశ్వరరావు,దొడ్డ బాస్కరావు,చల్లగుండ్ల చెన్నకేశవరవు,కర్లపూడి బాలు,బొంతూ అప్పారావు,బాల రామారావు,మాదాల చంద్రరావు,దొండపాటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## గాంధీ జయంతి సందర్భంగా క్విజ్ పోటీల నిర్వహణ



*అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు గాంధీ జీవితం, వ్యక్తిత్వంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ నేపధ్యంలో జరిగిన కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పి హరిత గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గాంధీ జీవితం ఎంతో ఆదర్శనీయమని, అహింసాయుత మార్గంలో సత్యంతో ఎదుటివారిని మార్చవచ్చుని ఆచరించి చూపిన మహాత్ముడని అన్నారు.మనకు స్వేచ్ఛాయుత జీవితాన్ని ప్రసాదించుటకు తన నాయకత్వంలో జాతీయోద్యమాన్ని నడిపారని అన్నారు. అనంతరం క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాగా ప్రథమ బహుమతిని చిన్నంశెట్టి బజార్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గెలుచుకోగా ద్వితీయ బహుమతిని నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల గుర్తింపుకై గ్రామ సభ

*దమ్మపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2025-26 సంవత్సరానికి గాను పనుల గుర్తింపుకై బుధవారం గ్రామ సభలు జరిగాయి. ప్రజల భాగస్వామ్యంతో పనుల గుర్తింపు ప్రణాళిక గ్రామ సభలు మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో జరిగాయి. కాగా జమేదారుబంజర గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామ సభలో జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ ఎన్ రవి హాజరై మాట్లాడారు. ఉపాధిహామీలో కేంద్రం ఆమోదించిన 266 పనులు ఉన్నాయని వాటిలో మన జిల్లా కలెక్టర్ ముఖ్యమైనవిగా చెప్పిన 39 పనులు గుర్తించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అదే విధంగా 100శాతం సబ్సిడీతో వ్యక్తిగత పనులు అయిన ఇంకుడు గుంతలు, గేదెల షెడ్లు, నాడెప్ కంపోసు పిట్, కోళ్ళ షెడ , మేకల షెడ్, పండ్ల తోటల పెంపకం, ఫార్మపాండ్ తదితర పనులు పెట్టుకోవాలని పేర్కొన్నారు. ఈ గ్రామ సభలో అడిషనల్ పిఓ వేముల సుధాకర్, కార్యదర్శి ముక్తేశ్వరరావు, జెఇ స్వామి, టిఎ బాలస్వామి గ్రామ ప్రజలు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్ధుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**కారేపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** గిరిజన విద్యార్ధిని విద్యార్ధుల భవిష్యత్ బంగారుబాటలో పయనించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల వసతి సౌకర్యాలు కల్పించి వారి విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ బుధవారం పేర్కొన్నారు. కారేపల్లి మండలంలోని రేలకాయలపల్లిలో నూతనంగా నిర్మాణం చేపట్టి పూర్తి అయిన ఈఎంఆర్ఎస్ భవనంను భారత ప్రధాని నరేంద్రసింగ్ మోడీ దార్తి జన జాతీయ గ్రామ ఉత్కర్ అభియాన్‌లో భాగంగా ఈఎంఆర్ఎస్ భవనంను ప్రారంభించారు. అనంతరం ఈఎంఆర్ఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... 2021వ సంవత్సరంలో అప్పటి ప్రాజెక్టు అధికారి వీపీ గౌతమ్ గిరిజన విద్యార్థినీ విద్యార్ధుల విద్యపై మక్కువ కలిగేలా మారుమూల ప్రాంతంలో ఈఎంఆఆర్ఎస్ పాఠశాల నిర్మాణానికి భూమి సేకరణ చేయాలని



ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన అన్నారు. గిరిజన విద్యార్ధుల సంక్షేమం కోసం ఇక్కడ నిర్మించిన పాఠశాలలో ఏది తక్కువ కాకుండా అన్ని వసతులు కల్పించామని విద్యార్ధులు బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆయన అన్నారు. అలాగే 25సంవత్సరాలుగా వెనుకబడిన ప్రాంతాన్ని త్వరలో అభివృద్ధి జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రి కావాలని గిరిజనులు కొరుతున్నందున రాష్ట్ర మంత్రులను సంప్రదించి తప్పనిసరిగా పీహెచ్‌సీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని, పాఠశాల కొరకు భూమి ధానం

వ్యవసాయానికి సంబంధించిన అంశాలు అలాగే వివిధ క్రీడలలో తర్ఫీదు ఇచ్చి విద్యార్థినీ విద్యార్ధుల విద్యాభివృద్ధి కొరకు నిషాణతులైన ఫ్యాకల్టీలను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలు పోస్ట్మెట్రిక్ హాస్టల్‌లో ప్రీమెట్రిక్ హాస్టల్‌లో చదువు పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్ధులు చదువు పట్ల ఎక్కడా తక్కువ కాకుండా 24గంటలు ఐటీడీఏ అధికారులతో పాటు హెచ్ఎంలు వార్డెన్లు, ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యాబుద్ధులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసఉకుంటున్నామని తెలిపారు. విద్యార్ధులు తప్పనిసరిగా సమయానుకూలంగా చదువుకొని మంచి ర్యాంకులు సాదించి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మీ గ్రామానికి మంచి పేరఉ ప్రతిష్టలు తేవాలని ఆయన అన్నారు. అంతకు ముందు గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ







ఆదేశించారన్నారు. రేలకాయలపల్లిలోని గ్రామాల రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈఎంఆర్ఎస్ పాఠశాల నిర్మాణానికి వారి యొక్క సొంత భూములను దానం చేశారని, 2022వ సంవత్సరంలో భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి స్దాయిలో అన్ని సౌకర్యాలతో బుధవారం ప్రధానమంత్రి చేత ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే గిరిజన విద్యార్ధుల విద్యాభివృద్ధి కోసం నవోదయ పాఠశాలలు నిర్మాణం చేపట్టి ఎందరో గిరిజన విద్యార్థిని విద్యార్ధులకు అన్ని సౌకర్యాలతో విద్యాబుద్దులు నేర్పించడం జరిగిందని ఈ పాఠశాలలోన్ల చదువుకున్న విద్యార్ధులు పెద్ద పెద్ద

చేసిన రైతులకు ప్రభుత్వం ద్వారా బోర్డు కంరెంటు వారు అడిగింది. తప్పనిసరిగా ఇప్పించడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం బి రాహుల్ మాట్లాడుతూ... మారుమూల ప్రాంతాలలోని గిరిజన విద్యార్థిని, విద్యార్ధుల కొరకు రూ. 35కోట్ల వ్యయంతో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని వసతి సౌకర్యాలతో ఈఎంఆర్ఎస్ కళాశాలను నిర్మించడం జరిగిందని, దసరా సెలవులు కాగానే తనికెళ్ళ నుండి రేలకాయలపల్లి ఈఎంఆర్ఎఫ్ పాఠశాలకు విద్యార్థిని విద్యార్ధులను తరలించి వారికి చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు ప్రకృతి పరంగా అనేక అంశాలు

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే విద్యార్థినీ విద్యార్ధుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భూదానం చేసిన రైతులకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకులాల అడిషనల్ సెక్రటరీ చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, తహాశీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో రమేష్, మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ భూక్య రమణ, ప్రజా ప్రతినిధులు, కళాశాల ఫ్యాకల్టీలు, విద్యార్థిని విద్యార్ధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా జాతిపిత గాంధీ జయంతి వేడుకలు

**కల్లూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త** జాతిపిత మహాత్మాగాంధి 155వ జయంతి వేడుకలను బుధవారం కల్లూరులో ఘనంగా జరుపుకున్నారు. ఎంపిడిఓ కార్యాలయం నందు జరిగిన వేడుకల్లో కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని గాంధి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గాంధి అడుగుజాడల్లో నడిచి శాంతి, సమానత్వం, ఐక్యత కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, యువ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, మట్టా రామకృష్ణ, తురాబ్ అలీ, జి. ప్రవీణ్, బానోతు చందు, షేక్ అయూబ్, బొడ్డు తిరుపతిరావు,



కుంచాల గురవయ్య, బొడ్డు పిచ్చయ్య, షేక్ జాని, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య పట్టణ, మండల కమిటి ఆధ్వర్యంలో...

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయం నందు జరిగిన గాంధి జయంతి వేడుకల్లో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఆర్యవైశ్య పట్టణ కమిటి అధ్యక్షులు చలవాది నగేష్, మండల కమిటీ అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు తదితరులు గాంధి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా



నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొప్పవరపు నరసింహారావు, మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దారా సురేష్, గుర్రం పూర్ణయ్య, మాజీ ఆలయ కమిటి చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, పసుమర్తి రాంబాబు, హెచ్ఎం రాయల నాగేశ్వరరావు, బొగ్గవరపు సుగుణాకర్‌రావు, ఊరా రాజేష్, రాయల మురళి, రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల సందీప్, దోసపాటి శ్రీనివాసరావు, గౌరవరం కిషోర్, రాయల సత్యనారాయణ, రాచమల్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాకు మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు, బుచ్చమ్మ, లక్ష్మి, పోలుగొండ ప్రభాకర్, లక్ష్మణ్, మోహన్ రావు, సత్తెమ్మ,



జోగమ్మ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ సీపీ.



**కారేపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** సింగరేణి మండలం భాగ్యనగర్‌తండా బొడ్రాస్‌కుంట వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 2 ద్విచక్ర వాహనాలు పరస్పరం ఎదురుగా ఢీకొనడం వల్ల ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఒక వ్యక్తి చికిత్స పొందుతున్న విధితమే ఆక్సిడెంట్ జరిగిన ప్రదేశంను లా అండ్ ఆర్డర్ అడిషనల్ సీపీ ప్రసాదరావు బుధవారం సందర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అదే విధంగా అక్కడి వాహనం తనిఖీలు నిర్వహించి వాహనదారులను ఉద్దేశించి రోడ్డు ప్రమాదాలపై కౌన్సిలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి రూరల్ సీఐ బి తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్ రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని కారేపల్లిలో



బుధవారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కారేపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు ఇతర చోట్ల మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం, పంచాయితీ కార్యాలయం వద్ద వర్తక సంఘం భవనంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.... గాంధీ ఆశయాల దిశగా ప్రతి ఒక్కరఉ నిలవాలని అన్నారు.

## పంచాయతీ సెక్రటరీగా బర్ల ప్రభాకర్

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీకి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సెక్రెటరీ బర్ల ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పినపాక



నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు(అడ్వకేట్) భజన సతీష్ బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీకి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు(అడ్వకేట్) భజన సతీష్, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది గిరిజన కుటుంబాలు " కుల బహిష్కరణ "

**గ్రామంలో ఎవరితో మాట్లాడినా .... నీళ్లు తాగినా రూ. 10 వేలు జరిమానా ....!**

**కొమరం భీం కాలనీ పెద్దలు తీర్పు భయం గుప్పెట్లో బ్రతుకుతున్న గిరిజన కుటుంబాలు**



*సత్తుపల్లి, అక్టోబర్ 02, ప్రభావార్త:*

విద్య, వైద్య, శాస్త్ర రంగాల్లో ఓ వైపు సమాజం ముందుకు దూసుకు వెళ్తుంటే ఇంకా కొందరు పూర్వ ఆచారాలు

వారి మూఢత్వాల ప్రకారం మేము చెప్పిందే వేదం .. మేము చెప్పినట్లు వినాల్సిందే మా మాటలు ఖాతరు చేయకుంటే అందుకు జరిమానాలు కట్టాల్సిందేనని ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రారమ సమీప కొమరంభీం కాలనీ గ్రామ పెద్దలు హుకుం జారీ చేసి ఎనిమిది గిరిజన కుటుంబాలను కుల బహిస్కరణ చేసిన సంఘటన వెలుగు చూసింది. పై గ్రామ గిరిజన పెద్దలు తోటి గిరిజన కటుంబాలను నేటి సభ్య సమాజం తలవంచుకునేలా హుకుం జారీ చేయడాన్ని మండలంలో ఈ సంఘటన సంచలనం రేకెత్తిస్తుంది. ఈ పెద్దల తీర్పుతో పిల్లా, జల్లా వృద్ధులు, పాపలతో నివాసం ఉంటున్న ఆ బాధిత గిరిజన కుటుంబాలు భయం గుప్పెట్లో బిక్కు బిక్కుమంటూ బ్రతుకుతూ కాలం వెల్లదీస్తున్న కుటుంబాల పరిస్థితి తీరు ఈ విధంగా ఉంది.

పై గ్రామ పెద్దల్ని ఓ ఉమ్మడి గిరిజన భూమి విషయంలో అడిగినందుకు మమ్ముల్నే అడిగే వారా అని ఐదుగురు సభ్యులు గల పెద్దల బృంధం ఎనిమిది గిరిజన కుటుంబాలను దారుణంగా కుల బహిష్కరణ చేసి నానా తంటాలు పెడుతున్న తీరును బాధిత కుటుంబాలవారు బుధవారం ప్రభాతవార్తకు వివరించారు. మండల పరిధిలోని గంగారం గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 40 లో 125 ఎకరాల ప్రభుత్వ భూమిని నాడు ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళరావు 50 మంది గిరిజనులకు ట్రైబల్ జాయింట్ ఫార్మింగ్ కోపరేటివ్ సొసైటీ పేరుతో సుమారు 40 ఏళ్ల క్రితం ( ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. వీరంతా ఉమ్మడిగా వివిధ రకాల పంటలు అట్టి భూమిలో సాగు చేసుకొని గిరిజనులు ఫలసాయం పొందేవారు.

ఈ గిరిజన సొసైటీలో సభ్యులుగా ఉన్న ఉన్నవారికే ఈ భూమి మీద హక్కులుంటాయి. ఇందులో కొందరు అనారోగ్యంతో మరియు ఇతర కారణాలతో చనిపోయిన వారు, వయస్సు పై బడిన వారు ఉండటంతో అట్టి వారి వారసులుగా మాకు పై భూముల్లో హక్కులుంటాయని కొమరం భీం కాలనీకి చెందిన బాధిత గిరిజనులు పెద్దలను నిలదీయడంతో మమ్ములను గ్రామం నుండి కుల బహిష్కరణ చేశారని, బాధిత గిరిజన కుటుంబాలకు చెందిన సోయం నాగవేణి, వి.దివ్య, ఊకె కృష్ణకుమారి, కృష్ణవేణి, సోయం పుష్ప, సున్నం సత్యనారాయణ, ఊకె వెంకటేశ్వరరావు, సోయం సౌందర్యలు ప్రభాత వార్త ముందు ఆవేధన వ్యక్తం చేశారు. పై 125 ఎకరాల ఉమ్మడి గిరిజనులకు ఇచ్చిన భూమిలో మా తాత, ముత్తాతల పేరుతో ఉందని, ఇప్పుడు వారు చనిపోవడంతో అట్టి భూముల్లో మాకు వాటాలు ఇవ్వాలని అడిగినందుకు కొమరం భీం కాలనీకి చెందిన ఐదుగురు పెద్దలు మా ఎనిమిది కుటుంబాలను నిర్ధాక్షనీయంగా గ్రామ నుండి కుల బహిష్కరణ చేశారని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మేము కానీ, మా పిల్లలు కానీ గ్రామంలో ఎవరితో మాట్లాడినా, పిల్లలు పిల్లలతో కలిస ఆడుకున్నా, గ్రామంలో మంచినీరు తీసుకెళ్లినా అందుకు పెద్దలు విధించిన రూ. 10 వేలు జరిమానా కట్టి తీరాల్సిందేని పెద్దలు మమ్మల్ని, పిల్లలను భయ బ్రాంతులకు గు రి చేస్తున్నారని బాధిత గిరిజన కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు, వృధ్ధులతో ఉంటున్న మాకు పై గ్రామ పెద్దల నుండి ప్రాణ హాని ఉందని తామంతా భయం గుప్పెట్లో బ్రతుకుతున్నామని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పై గ్రామ కాలనీకి చెందిన ఐదుగురు పెద్దలతో ప్రాణ హాని ఉందని గ్రామంలో విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని బాధిత గిరిజన కుటుంబాలు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఏసిపి వివరణ :

పై గిరిజన కుటుంబాల కుల బహిష్కణ విషయం గురించి కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘుని బుధవారం ప్రభాతవార్త అడుగగా, విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

.

# సత్తుపల్లి వార్త

**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## నేటి నుండి ఇంటింటి కుటుంబ సర్వే : ఆర్డీవో

*సత్తుపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పధకాలను డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కుటుంబ డిజిటల్ కార్డుకు సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలంలో వాచ్యా నాయక్ తండా, సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డును ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్. రాజేందర్ గౌడ్, బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన పై రెండు ప్రాంతాల్లో నేటి నుండి 8వ తేదీ వరకు మండల స్థాయి అధికారుల టీమ్‌తో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆర్డీవో తెలిపారు. అర్బన్ పరిధిలో సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డు , కల్లూరు మండలం, వాచ్యానాయక్ తండాలోని పైన తెలిపిన తేదీల్లో సర్వే జరిగే రోజుల్లో కుటుంబ సభ్యులందరూ కూడా ఇంటి వద్దనే ఉండి మండల స్థాయి అధికారులకు వారు అడిగిన వివరాలను చూపించాలని, మండల టీమ్‌కు ఎలాంటి జీరాక్స్ పేపర్లు ఇవ్వాల్సిన అవసరం లేదని, కేవలం, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు చూయిస్తే చాలని ఆర్డీవో రాజేందర్‌గౌడ్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన పై గ్రామాల ప్రజలు సధ్వినియోగం చేసకోవాలని ఆర్డీవో కోరుతున్నారు.

## అహింస అనే ఆయుధంతో స్వాతంత్రం తెచ్చిన మహాత్మాగాంధీ



*సత్తుపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త:*


భారతదేశాన్ని పాలించిన ఆంగ్లేయులను అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను దేశం విడిచి వెళ్లేలా తరిమి కొట్టిన

సమర యోధుడు, జాతి పిత మహాత్మాగాంధీ అని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకలు డా మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. మహాత్మాగాంధీ జయంతి వేడుకల నేపథ్యంలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో మహాత్మాగాంధీ విగ్రహానికి, సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూల మాలలను వేసి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ దంపతులు బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్రం అందించిన మహనీయుడు జాతి పిత మహాత్మాగాంధీ అని వారు కొనియాడారు. అనంతరం పట్టణంలో హిందూ శ్మశాన వాటికలో ఫారెస్టు మరియు పోలీస్ అధికారులతో కలిసి వివిధ రకాల మొక్కలను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ దంపతులు నాటారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ అనిశెట్టి రఘు, సిఐ టి.కిరణ్,తహసీల్దార్ యోగీశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌తోట సుజలారాణి, మండల ఆర్యవైశ్య



సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, పింగలి శామ్యుల్, కౌన్సిలర్లు మందపాటి పద్మావతి జ్యోతి, దూదిపాల రాంబాబు, కంటె నాగలక్ష్మి, గ్రాండ్ మౌలాలి, ఫారెస్టు సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా గాంధి జయంతి వేడుకలు



*తల్లాడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో మహాత్మాగాంధి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ యం. చంద్రమౌళి గాంధి చిత్రపటానికి నివాళులర్పించగా, జిల్లా పరిషత్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు, దారా శ్రీను, దగ్గుల కమలాకర్‌రెడ్డి తదితరులు మహాత్మాగాంధి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మాగాంధి చేసిన త్యాగం వెల కట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మాగాంధి జయంతి వేడుకలు

*పెనుబల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త*

జాతి పిత మహాత్మాగాంధి జయంతి వేడుకలను బుధవార పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. వియం. బంజర్ రింగ్ సెంటర్ వద్ద పెనుబల్లి వర్తక సంఘం ఆధ్వర్యంలో గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి వర్తక సంఘం చైర్మన్ నాగుబండి ప్రభాకర్‌రావు, జిల్లా నాయకులు ఆచంటి శ్రీనివాసరావు, పసుమర్తి విశ్వనాధ్, కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, వంగా గిరిజాపతి, మిట్టపల్లి కిరణ్‌కుమార్, గాయం తిరుపతరావు, మిద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఎంపిడిఓ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులు బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి



*తల్లాడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త*

ఆర్టిసి వారు అందించే బస్‌పాస్‌లను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు అన్నారు. బుధవారం తల్లాడ రైతు వేదిక నందు క్లబ్ ఆర్ధిక సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు బస్‌పాస్ మేళాలో బస్‌పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులంతా ఈ బస్‌పాస్‌లతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో 50 శాతం రాయితీతో ప్రయాణించవచ్చని తెలిపారు. సత్తుపల్లి ఆర్టిసి డిపో వారు తమను సంప్రదించి దివ్యాంగులకు పాస్‌లకయ్యే ఖర్చులను భరించాలని కోరగా వెంటనే అంగీకరించినట్లు తెలిపారు. 190 మంది దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మునీర్‌పాషా, శాంసన్, లయన్స్ క్లబ్ ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, డిసిలు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, రాఘవరెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, కర్నాటి లక్ష్మారెడ్డి, దివ్యాంగుల అధ్యక్షులు మోదుగు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్లకు పారిశుద్ధ్య సామాగ్రి వితరణ



**కామేపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం జాస్తిపల్లి పంచాయితీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు గ్రామ పెద్దలు రాయల వీరన్న పారిశుద్ధ్య పనుల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని బుధవారం వితరణగా అందజేశారు. పంప్ ఆపరేటర్ సుదర్శన్‌కు శాడిల్ కూడా వితరణగా అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వీరన్న సామాగ్రిని అందజేసినందుకు వీరన్నను పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు, మల్టీపర్పస్ వర్కర్లు అభినందించారు. వారి దాతృత్వాన్ని ప్రశంసించారు.

## ప్రపంచ శాంతి సాధనకు మహాత్మాగాంధీ సిద్ధాంతాలే మార్గదర్శకాలు



**కామేపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :**
జాతిపిత మహాత్మాగాంధీ అనుసరించిన అహింసాయుత విధానాలు వల్లనే ప్రపంచ శాంతి ఏర్పడుతుందని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అభిప్రాయపడ్డారు. బుధవారం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ ఉత్తమ కార్మికులుగా మేకల వెంకట్రావు, ఆనందరావులను శాలువాలు కప్పి అభినందించారు. ఈ జయంతిలో డిసీసీబీ డైరెక్టర్ మేకల మాల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... బ్రిటిష్ వారు మన దేశానికి వ్యాపారం పేరుతో వచ్చి సంపదని కొల్లగొట్టడం బ్రిటిషన వారు చేసే ఆగడాలు అరాచకాలు మరణించడం చూసి చలించిపోయిన మహాత్మాగాంధీ అహింసాహిత సిద్ధాంతం ద్వారా విదేశీ వస్త్ర బహిస్కరణ ద్వారా అనేక విధాలుగా పోరాటాలు చేసి, ఏలాంటి పదవులు ఆశించకుండా స్వాతంత్ర్యం తెచ్చి ఎపెట్టిన ధన్యజీవి మన బాపూజీ అని కొనియాడారు. మహాత్ముడు ప్రబోధించిన చెడు కనవద్దు... చెడు చూడవద్దు... చెడు వినవద్దు అనే సిద్ధాంతాల ద్వారా మానవాళి సమాజం బాగుపడుతుందని తెలిపారని, ప్రస్తుత సమాజంలో వాటిని పాటించడం అవసరమని, కానీ అహింసాయుత సిద్ధాంతం ద్వారా పోరాటం చేసి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన మహాత్ముడు మతోన్మాదుల హింసకు, తుపాకి తూటాలకు నేలకొరగడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. గ్రామ సమస్యలను ప్రజలను అడిగి సమస్యల పరిష్కారామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శంకర్, ఎన్ఆర్ఈజీఎస్ ఈసి డి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు బానోత్ నర్సింహానాయక్, మూడు కృష్ణ ప్రసాద్, కొమ్మినేని శ్రీను, ఆదూరి ప్రసాదు, బత్తుల రాంబాబు, ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షులు పాటిబండ ప్రసాద్, గోకర ముత్తమ్మ, మంగమ్మ, బూరుగడ్డ లాలయ్య, బావ్‌సింగ్, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి నివాళులర్పించిన తహాశీల్దార్ సుధాకర్

**కామేపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :**
కామేపల్లి తహాశీల్దార్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి వేడుకల విశిష్టతను వివరించారు. గాంధీజీ సేవలను కొనియాడారు. బాపూజీ సందేశానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఘనంగా నిర్వహించిన ఈ జయంతి వేడుకలలో డిప్యూటీ తహాశీల్దార్ రహీం, మండల రెవిన్యూ ఇన్సిపెక్టర్ సక్రు నాయక్, సీనియర్ అసిస్టెంట్ జి జ్యోతి, తహాశీల్దార్ కార్యాలయం సిబ్బంది సారయ్య, కన్నమాల శ్రీను, బావ్‌సింగ్, మదన్‌లాల్, మోసం రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కామేపల్లి,అక్టోబర్ 2, ప్రభాతవార్త :**
కామేపల్లి మండల కేంద్రంలో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శాంతి, సత్యాగ్రహం, సహాయ నిరాకరణ వంటటి ఆయుధాలతో బ్రిటీష్ వారితో చివరకంటూ పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఒక గొప్ప పోరాడుయోధుడు మహాత్మాగాంధీ అని ఆయన కొనియాడారు. ప్రపంచానికి శాంతి అనే ఆయుధాన్ని పరిచయం చేసి విశ్వశాంతి అనే ఆయుదాన్ని పరిచయం చేసి విశ్వశాంతికి బాటలు వేసారని టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి గుర్తు చేశారు. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా యుద్దమేఘాలు కమ్ముకున్న పరిస్దితుల్లో జాతిపిత మహాత్మాగాంధీ చూపిన శాంతి మార్గమే ప్రపంచ మనుగడకు మార్గమని ఆయన అన్నారు. ఈ దేశంలో పౌరులు హక్కులతో పాటు తమ బాధ్యతలను నెరవేర్చినప్పుడే ఈ దేశం అగ్రగామిగా నిలుస్తుందని చెప్పిన బాపూజజీ మాటను మనమంతా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ధరావత్ అనురాధ, మాజీ సర్పంచులు అజ్మీర అర్జున్, అజ్మీర రాందాస్, మాజీ ఉప సర్పంచులు రాయల లక్ష్మయ్య, అజ్మీర లక్ష్మణ్, నాయకులు కొర్ర రాములు, బండి నర్సింహారావు, బి సుమన్ నాయక్, మహిళా నాయకురాలు ఏ సుశీల భాయ్, పాపియా నాయక్, కృష్ణ నాయక్, భూక్యా సీతారాములు, సుశీల, కొర్ర ధ్వాలి, యువజన కాంగ్రెస్ నాయకులు దొడ్డ వేణు, లావుడ్యా వినోద్, గుండ్ల రమేష్, కేశగాని శ్రీనివాస్, శ్రీహరి, రాందాస్ నాయక్, దీవెల రంగయ్య, కాలంగి చలం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు చిరస్మరణీయం

**తల్లాడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త**



పరిసరాల పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికుల సేవలు చిరస్మరణీయం అని ఎంపిడిఓ యం. చంద్రమౌళి కొనియాడారు. మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామి పథకం గ్రామసభలో తల్లాడ పంచాయితీలో పనిచేసే కార్మికులను ఎంపిడిఓ, కార్యదర్శి కృష్ణారావులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితి అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అమోఘం అని, కార్మికులు లేకుండా అభివృద్ధి జరగదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీసీలు సుభద్ర, భద్రమ్మ, మాజీ జట్పీటిసి మూకర ప్రసాద్, సిబ్బంది వేలాద్రి, చాంద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సర్వేయర్ మృతి

**తల్లాడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన ప్రైవేట్ సర్వేయర్ కటికి బాబూరావు (65) బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. గత వారం రోజుల నుండి హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ప్రైవేట్ సర్వేయర్‌గా కల్లూరు, తల్లాడ, ఏన్కూరు, వైరా గ్రామాల ప్రజలకు ఆయన సుపరిచితులు. బాబూరావు మరణంతో మల్లవరంలో విషాదం నెలకొనగా బాబూరావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మరణ వార్త తెలియగానే లయన్స్ క్లబ్ తల్లాడ మండల తొలి చైర్మన్ నంబూరి నారాయణరావు నివాళులర్పించారు.







నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## లౌకికి ప్రజాస్వామ్య పరిరక్షణ కమ్యూనిస్టు లక్ష్యం




**ముదిగొండ అక్టోబర్ 02, ప్రభాతవార్త:**
లౌకికి ప్రజాస్వామ్య పరిరక్షణ కమ్యూనిస్టు లక్ష్యంమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా రమేష్ అన్నారు. బుధవారం స్థానిక మచ్చా వీరయ్య భవనంలో జరిగిన గ్రామ శాఖల మహాసభలో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతు లబ్ధి పొందుతున్నారని విమర్శించారు. దేశాన్ని విచ్చిన్నకర శక్తులైన మోదీ, అమిత్‌షా ల నుండి రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు. అనంతరం ఒకటి, రెండు మహిళా శాఖల నూతన కార్యదర్శులుగా పటాన్ దస్తగిరి, మెట్టెల సతీష్, మందారపు పద్మావతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మండల నాయకులు మంకెన దామోదర్, మందరపు వెంకయ్య, ఇరుకు నాగేశ్వర్‌రావు, రాయల శ్రీనివాసరావు, బట్టు రాజు, వేల్పుల భద్రయ్య, ఆయా శాఖల కాందాని లింగయ్య, పుచ్చకాయల సురేష్, లక్ష్మయ్య, పారుపల్లి నాగేశ్వరరావు, చెట్టుబోయిన వెంకటేశ్వర్లు, బుర్రా ధర్మయ్య, కట్టకూరి ఉపేందర్, ఇరుకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శ్త్రాసి జయంతి వేడుకలు



**ముదిగొండ అక్టోబర్ 02, ప్రభాతవార్త:**
ముదిగొండ మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో తహాశీల్దార్ సునీత ఎల్జిబెత్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇరువురి చిత్రపటాలకు పూల మాలలు వేసి రెవిన్యూ సిబ్బంది ఆర్ఐ ప్రసన్నకుమార్‌తో ఘన నివాళులు అర్పించారు. అనంతరం తహాశీల్దార్ సునిత మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. అలాగే జై జవాన్ జై కిసాన్ నినాదంతో జవాన్లు, రైతుల గుండెల్లో ధైర్యం నింపిన మాజీ ప్రధానమంత్రి స్వాతంత్ర్య సమరయోదుడు భారత్‌రత్న లాల్ బహదూర్ శాస్త్రి అని భారత జాతి గుర్తుంచుకోవాల్సిన ఆదర్శ నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్సెపెక్టర్ ప్రసన్న కుమార్, ఆర్ఏ సత్యానందం, అటెండర్ హారిక తదితరులు ఉన్నారు.

## గుంతలు పూడ్చిన మోహన్

**ముదిగొండ అక్టోబర్ 02, ప్రభాతవార్త:**
ముదిగొండ సువర్ణాపురం రహదారిపై వారం రోజుల క్రితం ఏర్పడిన గుంతల వల్ల విద్యార్థులు, ప్రయాణికులు పడుతున్న తీవ్ర ఇబ్బందులపై సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి స్పందించిన మోహన్ బుధవారం గుంతలు పూడిపించారు. సువర్ణాపురం గ్రామానికి చెందిన పసుపులేటి దేవేందర్, కొమ్మినేని రమేష్‌బాబు సూచనల మేరకు స్పందించి తన వంతు బాధ్యతగా కనపర్తి మోహన్ తన సొంత జెసీబీ ట్రాక్టర్‌తో కంకర రాయి తీసుకొచ్చి అట్టి గుంతలను పూడ్చారు. దీంతో సువర్ణాపురం, ముదిగొండ మండల పరిధిలోని గ్రామాల ప్రజలు మోహన్‌కు కృతఘ్నతలు తెలిపారు.






# భద్రాద్రిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**- ఘననివాళులు అర్పించిన న్యాయమూర్తి, ఐటిడిఏ పీవో, ఎమ్మెల్యే**

**- పలు చోట్ల అన్నదానాలు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. గాంధీ బోధించిన చెడు చూడకూడదు, మాట్లడకూడదు, వినకూడదు అని జ్యుడిషియన్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు ఉద్ఘాటించారు. పట్టణంలోని స్పెషల్ సబ్‌జైలు ప్రాంగణంలో జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్ అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైదీలకు గాంధీజీ జీవిత చరిత్రను వివరించారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, సత్యం, అహింస అనే పదాల ద్వారా ప్రతి ఒక్కరూ జీవించాలని సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ చిత్రపటానికి పూలమాల వేసి గాంధీజీ సేవలను కొనియాడారు. గిరిజన గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ ఏ.పద్మావతి, విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో డీఈ జీవన్‌కుమార్, టీఎన్‌జీవోస్ కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శులు డెక్క నరసింహరావు, గగ్గూరి బాలకృష్ణలు, ఆల్‌పెన్షనర్స్ డివిజన్ కార్యాలయంలో కార్యాలయంలో



అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు భూషణ్‌రావులు మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అదేవిదంగా పట్టణంలోని పాత మార్కెట్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, పలు రాజకీయ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంఘాలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ పక్కన గల హెచ్‌పీ పెట్రోల్ బంకు నందు బంకు నిర్వహకురాలు బానోత్ వాణి కుమారి ఆధ్వర్యంలో సుమారు 800ల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా జాతిపిత గాంధీ జయంతి వేడుకలు



**కల్లూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను బుధవారం కల్లూరులో ఘనంగా జరుపుకున్నారు. ఎంపిడిఓ కార్యాలయం నందు జరిగిన వేడుకల్లో కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని గాంధి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గాంధి అడుగుజాడల్లో నడిచి శాంతి, సమానత్వం, ఐక్యత కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, యువ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, మట్టా రామకృష్ణ, తురాబ్ అలీ, జి. ప్రవీణ్, బానోతు చందు, షేక్ అయూబ్, బొడ్డు తిరుపతిరావు, కుంచాల గురవయ్య, బొడ్డు పిచ్చయ్య, షేక్ జాని, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ఆర్యవైశ్య పట్టణ, మండల కమిటి ఆధ్వర్యంలో...** కల్లూరు ఎంపిడిఓ కార్యాలయం నందు జరిగిన గాంధి జయంతి వేడుకల్లో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఆర్యవైశ్య పట్టణ కమిటి అధ్యక్షులు చలవాది నగేష్, మండల కమిటీ అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు తదితరులు గాంధి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొప్పవరపు నరసింహారావు, మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దారా సురేష్, గుర్రం పూర్ణయ్య, మాజీ ఆలయ కమిటి చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, పసుమర్తి రాంబాబు, హెచ్ఎం రాయల నాగేశ్వరరావు, బొగ్గవరపు సుగుణాకర్‌రావు, ఊరా రాజేష్, రాయల మురళి, రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల సందీప్, దోసపాటి శ్రీనివాసరావు, గౌరవరం కిషోర్, రాయల సత్యనారాయణ, రాచమల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు త్రీ ఫేస్ విద్యుతును ఇవ్వాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని పోడు సాగు చేసుకుని వ్యవసాయం చేస్తున్న రైతాంగానికి త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాను అందించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీపీఎం పార్టీ లచ్చిగూడెం గ్రామ 18వ శాఖ మహాసభ శీలం కృష్ణమూర్తి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ మహాసభలో కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ.. ఏజెన్సీలోని ప్రతి రైతుకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా అందించాలని, డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీకి దుమ్ముగూడెం మండలంలో పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి సీతమ్మ, శీలం రమేష్, తెల్లం భద్రయ్య, బొర్రయ్య, రామారావు, కృష్ణమూర్తి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని చాటి చెప్పిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ

**అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 02, 2024**





గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఐ డి ఓ సి లో గాంధీ 155 వ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ మహాత్మాడు ఏది చెప్పారో అది ఆచరించారని తెలిపారు. అహింసా సిద్ధాంతాన్ని నమ్మి ప్రపంచ దేశాల మద్దతు పొందారని తెలిపారు. అహింసతోనే ఏదైనా సాదించవచ్చుని నమ్మి భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. దేశానికి పట్టుకొమ్ములు గ్రామాలని చెప్పారని తెలిపారు. గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధిస్తుందని చెప్పారన్నరు. అంటారాని తనం నిర్మూలనకు ఎంతో కృషిచేశారన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీ కలలు కన్న ఆశయాలు కోసంకృషి చేస్తున్నాయని తెలిపారు. స్వచ్ఛాభారత్ పథకాన్ని మిషన్ కొనసాగిస్తున్నారని తెలిపారు. విదేశాల్లో చదువు ముగిచుకుని భారత దేశానికి తిరిగి వచ్చిన తరువాత గాంధీ మహాత్ముడు దేశం మొత్తం పర్యటించి, దేశంలోని ప్రజలు ఎలాంటి జీవితాన్ని అనుభవిస్తున్నారు. గ్రామాలు ఎలా ఉ న్నాయి, వారి జీవిన విధానం ఎలా ఉందని ఆనాడే సునిశితంగా పరిశీలన చేశారని తెలిపారు. అపరిశుభ్రత వలన గ్రామీణ ప్రజలు ఆనారోగ్యం భారిన పడుతున్న విషయాన్ని గమనించారు. ఆయన ఆశయాలు నేడు ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. వాటిని కింద స్థాయి ప్రజలకు అందేవిధంగా పనిచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లాలోని ఇతర అధికార యంత్రాంగానికి రోల్ మోడల్గా ఉండే విధంగా కలెక్టరేట్ ఉద్యోగులు మహాత్ముని జీవితంలో చూపిన విధంగా చిత్త శుద్ధితో, మనుసు పెట్టి పనిచేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ రమాదేవి , జిల్లా అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ఘనంగా నివాళులు అర్పించిన పాల్వంచ పట్టణ కాంగ్రెస్ శ్రేణులు**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 02, 2024**

ఈ రోజు మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో KSP రోడ్డు లో గల పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ ఈ రోజు మనం ఇంత స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామంటే అది మహాత్ముని చలవేనని, గాంధీ గారి నాయకత్వం లోనే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, ఈ రోజు పలు దేశాలు ఆయన మార్గంలో పయనించి తమ తమ దేశాలను వలసవాదుల పాలన నుండి విముక్తి చేసుకున్నాయని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కి సరిగ్గా వంద సంవత్సరాల క్రితం అధ్యక్ష బాధ్యతలు స్వీకరించి కాంగ్రెస్ పార్టీ ద్వార ఈ దేశాన్ని బ్రిటిష్ వారి పాలన నుండి విముక్తి చేసిన సందర్భంగా ఆ గొప్ప నాయకుడు ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా INTUC అధ్యక్షులు SA జలీల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కాల్వ భాస్కర్,బట్టు మురళి,రాము నాయక్,భువన సుందర్ రెడ్డి, సీతారాం రెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, చింతా నాగరాజు,దొప్పలపూడి సురేష్ బాబు,పట్టణ కాంగ్రెస్ నాయకులు ,కొమర్రాజు విజయ్,నల్లమల సత్యం,పట్టణ OBC అధ్యక్షులు దీచీ చారి, రూరల్ కాంగ్రెస్ OBC అధ్యక్షులు కట్టా సోమయ్య,మండల మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ఖాజా మియా,జిల్లా మైనారిటీ నాయకులు SK దస్తగిరి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఓలపల్లి రాంబాబు,కిలారు నాగ మల్లేశ్వర రావు, ఏలూరి రామారావు,అబ్దుల్లా, NSUI భార్గవ్,అద్దంకి బాబు, మంజూర్ అలీ, కార్మిక నాయకులు SK చాంద్, సాంబయ్య, బాలు, హుస్సేన్ నాయక్,ఇజ్జగాని గౌడ్,లాలు నాయక్,జల్లారపు నాగేశ్వరావు, ఆవుల మధు, పాపారావు, లింగ్యా నాయక్,జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

